## నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్య మంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తనసొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడే వారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు. రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎంట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్ లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతి కి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణ మాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

## ఇండియన్ సినిమాలకు షాక్ ఇచ్చిన ట్రంప్

మినహాయింపు నిచ్చారు. ట్రంప్ నిర్ణయంతో భారతీయ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇక, సినిమా రంగంపై టారీఫ్‌లకు సంబంధించి డొనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'మన సినిమా బిజినెస్‌ను అమెరికా నుంచి దొంగిలిస్తున్నారు' అని రాసుకొచ్చారు. కాగా, ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో తెలుగు సినిమాలపై పెద్దఎత్తున ప్రభావం పడనుంది. పెద్ద సినిమాలే కాకుండా చిన్న సినిమాలూ అమెరికాలో రిలీజ్ అయి కోట్లు కలెక్ట్ చేస్తున్నాయి. ఓవర్‌సీస్ సినిమా బిజినెస్‌తో మరీ ముఖ్యంగా అమెరికా బిజినెస్‌తో తెలుగు చిత్ర పరిశ్రమ చాలా లాభపడుతోంది. ట్రంప్ నిర్ణయంతో ఈ లాభాలకు గండిపడినట్లు అవుతుంది.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు.

# అదృష్టంగా భావిస్తున్నా

రాష్ట్ర సంపద పెరగాలని ఆయన ఆకాంక్షించారు. నవరాత్రుల సందర్భంగా ఇప్పటి వరకూ 8 లక్షల మంది భక్తులు.. దుర్గమ్మ వారిని దర్శించుకున్నారని వివరించారు. ఈ రోజు ఒక్క రోజే 1.20 లక్షల మంది భక్తులు.. దుర్మమ్మను దర్శించుకున్నారని పేర్కొన్నారు. అమ్మ వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. పవిత్రతను కాపాడుతూ.. అధిక మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రసాదంలో నాణ్యత పెంచామని.. అలాగే వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించామన్నారు. అయితే అమ్మవారి దర్శనాల్లో అధిక సమయం సాధారణ భక్తులకే కేటాయించామని తెలిపారు. దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని చెప్పారు. 2014-19 మధ్య కాలంలోనే దుర్గ గుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తామన్నారు. రూ. 14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి పనులు చేపట్టామని వీటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలుండాలని పేర్కొన్నారు. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. తిరుమల కొండపై ఉన్నంత స్థలం.. ఇంద్రకీలాద్రిపై లేదన్నారు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాల్సి ఉందని.. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నామని సీఎం వివరించారు.

ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. ప్రముఖ దేవాలయాలకు నగదు కొదవ లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నవరాత్రుల్లో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ సోమవారం శ్రీసరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే ఈ రోజు మూల నక్షత్రం. అంటే అమ్మవారి జన్మ నక్షత్రం. ఈ నేపథ్యంలో దుర్గమ్మకు సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు ఏపీ ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ పట్టువస్త్రాలు సమర్పించేందుకు మధ్యాహ్నం 3.30 గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మేళ తాళాలు.. మంగళ వాయిద్యాలతో వారికి పూర్ణకుంభంతో వేద పండితులు, ఆలయ అధికారులు, మంత్రులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఈ దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ క్రమంలో అమ్మవారి లడ్డూ ప్రసాదంతోపాటు దుర్గమ్మ చిత్రపటాన్ని చంద్రబాబు దంపతులకు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు. సీఎం దంపతులకు స్వాగతం పలికిన వారిలో.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఎంపీ కేశినేని చిన్నితోపాటు పలువురు మంత్రులు ఉన్నారు.

# ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలి

దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్ కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది. నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరఫున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపింది. ఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో వెల్లడించింది.

# జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు. ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

### తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు – మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి




హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. దీనికి క్యాబినెట్ సమావేశంలో చర్చ చేసి, మంత్రుల అభిప్రాయాలను తీసుకొని అవసరమున్న చోట మెట్రో విస్తరణ చేయడానికి ప్రణాళికలు చేశారని తెలిపారు. మూడు ఫేజ్‌ల్లో హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేవిధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కలుపుతూ మెట్రోను కట్టాలని కేసీఆర్ ప్రణాళికలు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడితే, మంత్రులు, ఎమ్మెల్యేలు మరో మాట మాట్లాడుతున్నారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. గురుశిష్యులు ఇద్దరు కలిసి ఒకే రైలులో అమరావతికి వెళ్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఇల్లు లేని దగ్గర రోడ్లు వేయడం రేవంత్ మూర?త్వమే అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు. వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

## లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

ఎన్నికల్లో ఓటు వేయటానికి మధ్యంతర బెయిల్ ఇచ్చింది కోర్టు. ఆ తర్వాత ఆయన మళ్లీ జైలుకు వెళ్లారు. లిక్కర్ కేసులో 2025, జూలై 19వ తేదీన విజయవాడలోని సిట్ ఆఫీసుకు విచారణ కోసం వచ్చారు. ఏడు గంటల సుదీర్ఘ విచారణ తర్వాత.. సరైన సమాధాలు చెప్పలేదని.. లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయంటూ అరెస్ట్ చేశారు అధికారులు. అక్కడి నుంచి కోర్టులో హాజరుపరిచి.. ఆ తర్వాత రిమాండ్ కింద రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు అధికారులు. పలుసార్లు బెయిల్ పిటీషన్ డిస్మిస్ అయ్యింది. ఛార్జిషీటు ఇంకా దాఖలు చేయకపోవటంతో ఏసీబీ కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చింది. మంగళవారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది.

## నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ఎ÷-లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 16 నుంచి 65 వరకు మార్చి, సున్నా వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో పనిచేసే వారికి అక్కడే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని.. కొల్లూరులో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఇందిరా క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## వైసిపి డిజిటిల్ బుక్‌లో సొంత నేతలపైనే ఫిర్యాదులు

బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశా. ఈ ఫిర్యాదుపై నాకు న్యాయం చేస్తే జగన్ చెప్పినట్లు వైసీపీ కార్యకర్తలకూ న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది' అని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌లో మాజీ మంత్రిపై ఫిర్యాదు చేసిన తర్వాత వచ్చిన టికెట్‌ను సుబ్రహ్మణ్యం మీడియాకు చూపించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వైసీపీ కార్యకర్తల కోసం 'డిజిటల్ బుక్' వెబ్ సైట్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజాగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో యాప్‌ను లాంచ్ చేశారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్ష అని జగన్ చెప్పారు. 'రెడ్ బుక్' గురించి మాట్లాడుతున్న వారికి 'డిజిటల్ బుక్' సమాధానం అని పేరొన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా శిక్ష పడేలా చేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు మాజీ మంత్రి పైనే ఫిర్యాదు అందడంతో వైసీపీలో కలకలం రేపింది.

## కాశ్మీర్, లద్దాఖ్‌లకు కేంద్రం ద్రోహం

**శ్రీనగర్, (నినాదం):** జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హోదాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవిశ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండింటికీ ద్రోహం చేసిందని అన్నారు. కేంద్రం తన సొంత రోడ్‌మ్యాప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్యమైన' హామీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చుతామని హామీ ఇచ్చిందని అన్నారు. అయితే అది అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీమైన రక్షణ అవసరమని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు. గతంలో ప్రధానిని పర్యావరణ యోధుడిగా కొనియాడారని, 2019లో కేంద్రపాలిత ప్రాంతం (యుటి) హోదా కల్పించి, అక్కడి ప్రజల కలలను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపినపుడు ఎవరూ తప్పుపట్టలేదని అన్నారు. అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకిస్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పారని ఇప్పుటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు. మొదట డీలిమిటేషన్, తర్వాత ఎన్నికలు, చివరకు రాష్ట్రహోదా కల్పిస్తామని, ఇది మూడు దశల పక్రియ అని మొదట్లో చెప్పారని అన్నారు. డీలిమిటేషన్, ఎన్నికలు రెండూ కూడా పూర్తయ్యాయని, కానీ రాష్ట్ర హోదా హామీ ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు.

## గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికుల తో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకున్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

## ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం

**ముంబై,సెప్టెంబర్19:** ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2-3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు. 2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.

# అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ది చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# దేశంలో నీటియాజామన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్19:** వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.



# ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

## ఇబ్బడిముబ్బడి దిగుబడులతో నష్టాలు

## ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్19:** ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. యూరియా కొరతతో రైతులు ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఇదంతాదూరదృష్టి లోపంగానే చూడాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు.

# నెగెటివ్ ఎనర్జీని వదిలించుకోవాలి!

**తిరుమల,సెప్టెంబర్19:**మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీ లతో కొద్ది కొద్దిగా మరణిస్తు న్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.



# పసుపు పాలా..? పసుపు నీళ్లా..?

## ఆరోగ్యానికి ఏది బెటర్.. అసలు విషయం తెలిస్తే..



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే పసుపును ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వాస్తాయి.. పసుపు ఒక మసాలా దినుసు.. దీనిని పురాతన కాలం నుంచి వంటలలో ఉపయోగిస్తున్నారు. పుసుపు వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్ఫ్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా వుండే, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. అనేక వ్యాధులతో పోరాడటానికి, మంచి ఆరోగ్యాన్ని అంటే మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అయితే, పసుపు ప్రయోజనాలను పొందే విషయానికి వస్తే, రెండు ప్రసిద్ధ ఎంపికలు ఉన్నాయి.. చాలా మంది పసుపు పాలు లేదా పసుపు నీరు.. తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ కూడా ఆరోగ్యానికి మంచిదే.. రెండు పానీయాలు చాలా ప్రయోజనాలను అందిస్తాయి.. అయితే ఏది మంచిది? దేని వల్ల ఎక్కువ ప్రయోజనాలు అందుతాయి అనే విషయాలపై తరచూ సందేహం వ్యక్తమవుతుంటుంది.. పసుపును ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని.. అయితే.. వ్యక్తిగత అవసరాలు.. పానీయాల నుంచి మీరు పొందాలనుకుంటున్న ఆరోగ్య ప్రయోజనాలపై మీ ఎంపిక ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.పసుపు పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. శోథ నిరోధక లక్షణాలు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది.. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపు పాలు తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు, కీళ్ల వాతం ఇంకా వంటి ఇన్ఫ్లమేటరీ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ బూస్టర్: పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇంకా రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఉన్నాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తాగడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. ఇది శరీరం అంటువ్యాధులు, పలు వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. మెరుగైన జీర్ణక్రియ: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. పసుపు పాలు అపానవాయువు, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.నిద్రను మెరుగుపరుస్తుంది : వెచ్చని పాలు శాంతపరిచే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. పసుపుతో కలిపినప్పుడు, ఇది విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది.. ఇంకా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపు నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. నిర్విషీకరణ: పసుపు కాలేయాన్ని శుభ్రపరచడానికి, శరీరంలోని మొత్తం నిర్విషీకరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది.. బరువు నియంత్రణ: జీవక్రియను నియంత్రిస్తుంది. ఇంకా వాపును తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆరోగ్యకరమైన చర్మం: పసుపు నీరు తాగడం వల్ల దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వల్ల క్లియర్, గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పాలు వలె, పసుపు నీరు కూడా పిత్త ఉత్పత్తిని పెంచడం, జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది.

# నాన్‌స్టిక్ పాత్రల్లో వంట చేస్తే ఎంత డేంజరో తెలుసా?

## పాత తరం పద్ధతులే బెటర్



శరీరంలోని పోషకాహార లోపాలను పూరించడం నుంచి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వరకు ఆహారం కీలక పాత్ర వహిస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. శరీరానికి వచ్చే వ్యాధుల్లో 56 శాతం తప్పుడు ఆహార అలవాట్ల వల్లే వస్తున్నాయట. సమతుల్య ఆహారంపై మార్గదర్శకాలను కూడా ప్రచురించింది. నాన్ స్టిక్ పాత్రల్లో ఆహారం వండడం వల్ల ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆరోగ్యం కోసం మట్టి పాత్రల్లో వండాలని సిఫార్సు చేస్తోంది. అనారోగ్యకరమైన ఆహారం శరీరంలో వివిధ వ్యాధులకు కారణమవుతుంది. అయితే మనం ఏ పాత్రలు వాడుతున్నామో, ఎలా వండుతున్నామో ఓసారి గమనించుకోవాలి. నేటి కాలంలో ప్రతి ఒక్కరి ఇళ్లలో నాన్‌స్టిక్ పాత్రల వినియోగం పెరిగిపోయింది. పాతకాలం నాటి మట్టి పాత్రల వాడకం తగ్గిపోయింది. ఆరోగ్యాన్ని పాడుచేసే నాన్‌స్టిక్ వంటసామాన్లు వంటగది నిండా ఆక్రమించాయి. కానీ నాన్ స్టిక్ పాత్రలను ఉపయోగించకుండా దూరంగా ఉండాలని సూచిస్తోంది. బదులుగా పర్యావరణ అనుకూలమైనది మట్టి కుండలలో వండాలని సిఫార్సు చేస్తుంది. అలాగే ప్రోటీన్ సప్లిమెంట్లకు కూడా దూరంగా ఉండాలని చెబుతోంది. అవి నిర్జలీకరణం, పోషకాల అసమతుల్యతకు కారణమవుతాయట. వీటివల్ల మూత్రపిండాలు కూడా దెబ్బతింటాయని పేర్కొంది. సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టాలని, మట్టిపాత్రల్లో వంట చేయడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని చెబుతోంది. మట్టిపాత్రల్లో వంట చేయడం వల్ల ఏంటీ ప్రయోజనం? తక్కువ నూనె మట్టి పాత్రల్లో రుచిగా వంట చేయొచ్చు. అలాగే ఆహారం సహజ రుచి అలాగే ఉంటుంది. ఆహారంలోని పోషక విలువలు కూడా కోల్పోవు. బదులుగా ఆహారంలో యాసిడ్ పరిమాణం తగ్గుతుంది. మట్టి కుండల్లో వండడం వల్ల కూడా ఆహారంలోకి హానికరమైన రసాయనాలు విడుదల కావు. ఇలాంటి ఆహారం తింటే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. నిజానికి, అధిక ఉష్ణోగ్రతల వద్ద నాన్‌స్టిక్ పాన్‌లలో వండడం వల్ల విషపదార్థాలు విడుదలవుతాయి. ఇది ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణం అవుతుంది. అందుకే మట్టి కుండలలో వండాలని అలాగే స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలలో ఆహారాన్ని తినాలని సిఫార్సు చేస్తోంది. అవి ఇతర లోహ పాత్రల కంటే మన్నికైనవి. పరిశుభ్రమైనవి. పైగా శుభ్రం చేయడం కూడా చాలా సులభం. వంటేకాదు మట్టి లేదా సిరామిక్ పాత్రల్లో ఆహారాన్ని భుజించవచ్చు కూడా.

# అదీ లెక్క.. ఇది తింటే రక్తం పలుచుగా అవుతుంది.. గుండె జబ్బులు పరార్



ఈ మధ్య చిన్న వయసులోనే గుండె జబ్బులు వస్తున్నాయ్.. తక్కువ ఏజ్‌లోనే బీపీ సమస్యలు వెంటాడుతున్నాయ్. ఈ కారణాలతో రక్తం చిక్కబడుతోంది. ఆ రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతుంది. దీంతో రక్త ప్రసరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తం పలుచగా ఉంటేనే..గుండె పంప్ చేసేందుకు ఈజీ అవుతుంది. అందుకే ఈ మధ్య కాలంలో కొంతమంది సమస్యలు ఉన్నా, లేకపోయినా రక్తాన్ని పలుచన చేసే మెడిసిన్ వాడుతున్నారు. గుండె సమస్యలు, హైబీపీ వంటి సమస్యలు ఉన్నవారు.. ఇవి ఒకసారి మొదలెడితే లైఫ్ లాంగ్ వాడాల్సి ఉంటుంది. మీ లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే.. జీవితం కాలం ఈ మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. ప్రధానంగా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు వినియోగం.. నూనె, నెయ్యి లాంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తం చిక్కగా అవుతుంది. ఆయిల్ లేకుండా, ఉప్పు లేకుండా.. రా ఫుడ్ ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తం పలుచగా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్, ఈవెనింగ్ ఎక్కువ ఉడకని ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ.. మధ్యాహ్నం ఉడికిన ఫుడ్ తిన్నా అందులో ఉప్పు లేకుండా చూసుకుంటే రక్తం చిక్కబడటం ఆగుతుందని చెబుతున్నారు. ఇలా ఫాలో అయితే నెలా, రెండు నెలల తర్వాత మెడిసిన్ మానిసేనా ఇబ్బంది ఉండదని ప్రకృతి వైద్యులు మంతెన చెబుతున్నారు. ఎప్పుడైనా పండక్కి, పబ్బానికి ఉప్పు ఉన్న ఆహారం తింటే పర్లేదు కానీ.. రోజూ ఉప్పు తగినంత వేసిన ఆహారం తింటే తిప్పలు తప్పవంటున్నారు. మనిషి ఆరోగ్య వ్యవస్థను పాడు చేయడానికి ఉప్పే ప్రధాన కారణమని ఆయన అంటున్నారు. మనం తినే ఆహారమే మన హెల్త్‌నుడిపెండ్ చేస్తుందని చెబుతున్నారు.

# ఇలా చేస్తే.. పాడైపోయిన లివర్ ఒక్క దెబ్బతో శుభ్రం అవుతుంది..



మన శరీరంలో అన్నింటికంటే ఎక్కువ బాధ్యతలు నిర్వర్తించే అవయవం లివర్. మనం తినే ఎరువులు, పురుగు మందులు, కార్బైడ్ దోషాలు, మనం మింగిన మందుల్లో ఉండే కెమికల్ దోషాల్ని క్లీన్ చేసేది లివర్.అలానే వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్‌ని క్లియర్ చేసేది లివర్. అలాగే మన శరీరంలోని వివిధ రకాల టక్సిన్లను బ్రేక్ డౌన్ చేసి బయటకు పంపేది లివర్. ఇంకా ఎన్నో పనులు చేసే లివర్‌ను ఈ మధ్య ఇబ్బంది పెడుతున్న పెద్ద సమస్య ఫ్యాటీ లివర్. అలానే లివర్ సాగిపోవడం, గట్టిపడిపోవడం వంటి కేసులు కూడా చూస్తున్నాం. అలానే లివర్ సిర్రోసిస్ సమస్యలు కూడా ఈ మధ్య ఎక్కువగా వింటున్నాం. అవసరానికి మించి నూనె పదార్థాలు, కొవ్వు పదార్థాలు ఎక్కువ తినడం వల్ల లివర్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని.. ప్రకృతి వైద్యులు మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు. లివర్‌ను రక్షించిండానికి మెడిసిన్స్ కూడా పెద్దగా ఉపయోగపడవని ఆయన చెప్పారు. మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడమే లివర్‌కు మెడిసిన్ అని చెప్పారు. లివర్‌కు సూక్ష్మ పోషకాలు కావాలని.. అవి వండిన ఆహారాల్లో ఉండవని మంతెన చెబుతున్నారు. రోజులో 60 శాతం అయినా ఉడకని ఆహారం తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల విటమిన్స్, మినరల్స్ అందుతాయంటున్నారు. మధ్యాహ్నం మాత్రమే ఉడికిన ఆహారం తీసుకుని.. మార్నింగ్, ఈవెనింగ్.. జ్యూసులు, మొలకెత్తిన గింజలు, పండ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇవి మీ లివర్‌ను తిరిగి హెల్దీ చేయడంలో సాయపడతాయంటున్నారు. అలానే సాయత్రం 7 లోపు డిన్నర్ కంప్లీట్ చేయడం వల్ల లివర్ తనను తాను రికవర్ చేసుకుంటుందని మంతెన చెబుతున్నారు.

# ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ బదులుగా వైట్‌రైస్ తింటున్నారా.? ఇది తప్పక తెలుసుకోండి.!



ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పొద్దున్న లేచిన మొదలు.. నైట్ నిద్రపోయేవరకు ఎవరు ఏమి చేస్తున్నారో..? ఏ టైంకి ఏది తింటున్నారో.? ఎవ్వరికీ అర్థం కావట్లేదు. సాధారణంగా అందరూ మార్నింగ్ 10 గంటలలోపు టిఫిన్ తింటుంటే.. ఈకాలం యువత దాదాపుగా 11 గంటలకు తమ బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తి చేస్తున్నారు. సరే ఇదంతా పక్కనపెట్టండి.. ఇప్పుడంటే టిఫిన్స్ అవి ఉన్నాయ్ గానీ.. కొన్ని సంవత్సరాల క్రితం మన పూర్వీకులు టిఫిన్ చేయకుండా ఉదయాన్నే వైట్ రైస్ తిని కూలీ పనులకు వెళ్తుండేవారట. ఆసమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇన్‌ఫ్యాక్ట్ మన కంటే..వారి శారీరిక బలమే ఎక్కువ అని చెప్పొచ్చు. అయితే ఇప్పటి జనరేషన్ టిఫిన్ బదులుగా అన్నం తింటే.. అధిక బరువు పెరుగుతారని.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. మరి ఇంతకీ ఉదయాన్నే అన్నం తినడం మంచిదా.? కాదా.? ఉదయాన్నే అన్నం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కానీ వైట్ రైస్ మోతాదు తక్కువ ఉండేలా చూసుకోవాలి. మనం పొద్దునే లేచిన వెంటనే శరీరానికి చురుకుదనం కావాలి. అలాగే శక్తి కూడా చాలా అవసరం. ఈసమయంలో బరువును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట అన్నం తింటే.. రక్తంలోని చక్కెర స్థాయి కంట్రోల్‌లో ఉంటుంది. అయితే ఆ మార్నింగ్ సమయంలో అన్నం మోతాదు కూడా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఉదయం పూట అన్నం మోతాదు ఎక్కువగా ఉంటే.. లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా ఆహార పదార్థం ఏదైనా.. తక్కువ మోతాదులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఏ ఆహారమైనా.. మోతాదుకు మించి తింటే.. లేనిపోనీ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి..పైవార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# వార్నీ వెల్లుల్లి తొక్కలకు ఇంతుందా..? తెలిస్తే.. ఇకపై భద్రంగా దాచుకోవాల్సిందే..!



వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాని తొలగించిడంలో ఎంతో మేలు చేస్తాయి. ఇవన్నీ చర్మానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఈ పొట్టును పేస్ట్‌లా తయారు చేసి దాంట్లో కాస్త నీళ్ల కలిసి వాడుకోవాలి. దీనిని దురద, పింపుల్స్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం లభిస్తుంది. అలాగే అనారోగ్య సమస్యల బారిన పడకుండా రక్షిస్తుంది. ఇతర దీర్ఘకాలిక వ్యాధులను కూడా తొలగిస్తుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొంచెం నీళు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. పాదాల వాపును తగ్గించడానికి మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

# షుగర్ లెవల్స్ రోజరోజుకూ పెరిగిపోతున్నాయా.. ఇలాచేస్తే కంట్రోల్ అవ్వడం ఖాయం!

ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువై పోతున్నాయి. కొత్త కొత్త సమస్యలు కూడా వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో ఎక్కువగా అందరూ ఇబ్బంది పడే సమస్యల్లో డయాబెటీస్ కూడా ఒకటి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. డయాబెటీస్ ఉన్నవారు ఖచ్చితంగా కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ వ్యాధి రోజురోజుకూ ముదిరి.. ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. డయాబెటీస్‌కు ఇంకా సరైన మెడిసిన్ రాలేదు. కేవలం కొన్ని రకాల జాగ్రత్తలతో మాత్రమే నియంత్రణ చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. మధుమేహాన్ని కంట్రోల్ చేసే ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. పెరుగు అనేది ఎంతో ఆరోగ్యకరమైనది. సరిగ్గా వాడుకుంటే పెరుగుతో ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. పెరుగులో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయి. మరి ఇంత ఆరోగ్యకరమైన పెరుగుతో డయాబెటీస్‌ను ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెరుగుతో షుగర్ కంట్రోల్.. పెరుగు శరీరానికి రక్షణ కవచంలా పని చేస్తుంది. చాలా మంది పెరుగును అన్నంతో కలిపి తింటారు. అలా కాకుండా.. డయాబెటీస్‌తో ఉన్నవారైనా, లేనివారైనా.. ప్రతిరోజూ ఒక కప్పు పెరుగును తినడం వల్ల డయాబెటీస్ బారిన పడకుండా ఉంటారు. ఉన్నవారు కూడా నెల రోజుల్లో తగ్గించుకోవచ్చని నిపుణులు వెల్లడించారు. ఇటీవల చేసిన కొన్ని అధ్యయనాల్లో ఈ విషయం బయట పడింది. కాబట్టి మీరు కూడా షుగర్ వ్యాధితో బాధ పడేవారు అయితే పైన చెప్పిన విధంగా ఫాలో అయి.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోండి. పెరుగు తినడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. పెరుగుతో ఇతర బెనిఫిట్స్: 1. పెరుగును తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు, ముడతలు, మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా తయారవుతుంది. అలాగే జుట్టు కూడా బలంగా, దృఢంగా ఉంటుంది. 2. నిత్యం పెరుగును తీసుకుంటే రక్తపోటు కంట్రోల్ అవుతుంది. అలాగే గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. 3. పెరుగును తీసుకోవడం వల్ల అన్ని రకాల పొట్ట సమస్యలు దూరం అవుతాయి. దీంతోమలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. 4. నిత్యం పెరుగు తీసుకోవడం వల్ల వెయిట్ లాస్ అవుతారు. పెరుగులో ఫైబర్ కారణంగా.. కొద్దిగా తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. కాబట్టి ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. 5. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పెరుగు తింటే తక్షణమే శక్తి అంది.అలసట, నీరసం దూరం అవుతాయి.

## నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా నియామకమైన గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

## గణేష్ నగర్‌లో మహాన్నదానం




**జమ్మికుంట సెప్టెంబర్ 29 (ది క్రైమ్ న్యూ):** శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 24 వ వార్డు గణేష్ నగర్ లో రాజేష్ ఠాకూర్ రాకేష్ ఠాగూర్ ఆధ్వర్యంలో అదేవీ కర్ణ కటాక్షాలు మనందరి పైన ఉండాలని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోలకాని రాజు, ఆకుల రాజేందర్, మోతే స్వామి, కైలాస కోటి గణేష్, ఠాకూర్ దేవా, ఠాకూర్ సచిన్, భక్తులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికి "కామ్రేడ్ల" మెమోరండాలు అందజేత



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 29:** అక్టోబర్.2 పబ్లిక్ హాలిడే (పి.హెచ్.డి) ని మరో రోజుకు మార్చాలని కోరుతూ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కామ్రేడ్లు సోమవారం అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులకు మెమోరాండాలు సమర్పించారు. ఉదయం యూనియన్ రెండవ బ్రాంచ్ నాయకత్వంలో యూనియన్ సభ్యులు, రామగుండం రెండవ ఏరియా పరిధిలోని గనులు, డిపార్ట్మెంట్ల కు వెళ్లి, అక్టోబర్.2 న గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకేరోజు రావటం మూలంగా, పి. హెచ్.డి కోల్పోవడం జరుగుతుందని, తద్వారా తాము ఆర్థికంగా నష్టపోతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, పీ. హెచ్.డి తేదీ ని మరో రోజుకు మార్చాలని విజ్ఞప్తి చేస్తూ, కార్మికులు సంతకా లు చేసిన పత్రాలను స్థానిక అధికారులకు అందజేశారు. వినతి పత్రాలు అందజేత కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. పకాష్, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శులు శాంసన్, సాంబశివరావు, ఆర్గనైసింగ్ కార్యదర్శులు మహేందర్, సంపత్, పిట్ కార్యదర్శులు మహేందర్, రాజు, నారాయణ, శంకర్, రాజ సాగర్, కుమారస్వామి, రాజ్ కుమార్, విజయ్, రాకేష్, అరవింద్, నవీన్, రవీందర్, రమేష్, శ్రీనివాస్, పోచన్న శ్రీనివాస్ రెడ్డి, సతీష్, క్రిష్ణ, కుమార్, మహమ్మద్ అలీ, పోశం, వెంకటేష్, శ్రీధర్, రమేష్, కిషోర్, రామస్వామి, రమేష్, సతీష్, మహేందర్, కార్మికులు పాల్గొన్నారు.

## వైద్యవిద్యలో సీటు..బిజెపి నాయకుల సన్మానం



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాల నికి చెందిన ఇనుకొండ స్వప్న సిరిసిల్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో నాయకులు విద్యార్థిని స్వప్నను సోమవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. బేడ బుడిగ జంగం కులానికి చెందిన ఇనుకొండ రమేష్ -రాజేశ్వరిల కూతురు స్వప్న మొదటి ప్రయత్నంలోనే వైద్య విద్యలో సీటు సాధించడంలో తల్లిదండ్రుల కృషి ఉందని, పిల్లల అభివృద్ధికి ప్రతి తల్లిదండ్రులు పాటుపడాలని సుగుర్తి జగదీశ్వర చారి కోరారు.ఈ సందర్భంగా సీటు సాధించడంలో వెన్నంటి ఉండి సహకరించిన తల్లిదండ్రులకు పాదాభివందనం చేస్తూ తనకు అభినందనలు తెలిపిన గ్రామస్తులకు భవిష్యత్తులో అండగా ఉంటానని విద్యార్థిని స్వప్న ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ నాయకులు రేగూరి సుగుణాకర్,వేల్పుల ఓదయ్య,ఎడ్ల భూంరెడ్డి, కోతి రాజు, కిన్నెర ముత్తిలింగం,ఇనుకొండ విట్టల్,కుటుంబ సభ్యులు ఇనుకొండ సంపత్, ఇనుకొండ నరేష్, రాజు తదితరులు విద్యార్థిని సన్మానించిన వారిలో ఉన్నారు.

# కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి




**ధర్మపురి, సెప్టెంబర్ 29, (ది క్రైమ్ న్యూస్):** కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాల్లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు కార్యకర్తలు నాయకులు సుమారు 5 వందల మంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని చేస్తున్న అభివృద్ధికి మరియు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన ఓడిన ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అర్హతను బట్టి సముచిత స్థానాన్ని కల్పిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నా పైన నమ్మకం ఉంచి నాలుగు శాఖల బాధ్యతలు నా పైన ఉంచడమే కాకుండా నల్గొండ జిల్లాకు ఇంచార్జి గా నాకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఒక దళిత నాయకుడిని ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కన కూర్చునే అవకాశం నాకు దక్కిందని, తన గెలుపు కొరకు పార్టీ నాయకులు ఏ విధంగా కష్టపడ్డారో మీ మీ గ్రామ ఎంపిటీసీ జడ్పీటీసీ సర్పంచుల గెలుపు కొరకు అదే విధంగా కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. ఈ పోలీసు బందోబస్తులు, ఆడంబరాలు శాశ్వతం కాదని కార్యకర్తల ప్రేమ అభిమానాలే శాశ్వతమని, కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు, ఉద్యోగవిరమణ తప్పదు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 29:** ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి ఓసీపీ.1 ప్రాజెక్టు ఆఫీస్ డిప్యూటీ సూపరిండెంట్ ఎన్. నాగరాజు కు తోటి ఉద్యోగులు, సోమవారం ఆత్మీయ సన్మానంతో వీడ్కోలు తెలిపారు. సర్వీస్ కాలం పూర్తి చేసి ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా, ఉదయం ప్రాజెక్టు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, తోటి ఉద్యోగులు నాగరాజును పూలమాలలు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదని, అయితే సర్వీసులో ఉన్నంతవరకు సంబంధిత అధికారులనుండి, తోటి ఉద్యోగుల నుండి మంచి పేరు, గుర్తింపు తెచ్చుకోవాల న్నారు. నాగరాజు సింగరేణిలో చేరి 36 సంవత్సరాల కాలం పాటు సంస్థకు సేవలందిస్తూ, సౌమ్యులుగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఇక ఉద్యోగ విరమణ అనంతరం ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆయన కోరుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ఆర్. పాపయ్య, కాలరీ ఇంజనీర్ జి.ఎస్ నజీర్ అహమ్మద్, ఐఎన్టియూసి ప్రాజెక్టు కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి, టీబీజీకేఎస్ అధ్యక్షులు ఎం. రాజిరెడ్డి, ప్రాజెక్టు సంక్షేమ అధికారి సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా, దేశ నిర్మాణం లక్ష్యం



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 29:** వ్యక్తి నిర్మాణం ద్వారా, దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని, ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచారక్ బాను చందర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా, కేశవ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్తానిక బిఎంఎస్ కార్యాలయంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. 1925 లో ప్రారంభమై, నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాల్లో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. హిందువులలో ఐక్యతను, శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందన్నారు. హిందుత్వ జీవన విధానం, విశ్వశాంతికి ఆధారమని, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయన్నారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని ఆయన సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా, రాబోయే రోజులలో ఇంటింటి జన జాగరణ చేపట్టబోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పల్లె రామదొరైరెడ్డి, ముత్యాల బాలయ్య, జిల్లా కార్యకారిణి సభ్యులు గుండేటి దిలీప్, ఖండ సహ కార్యవాహ, బిఎంఎస్ నాయకులు సారంగ పాణి, కందుల నరహరి, రాజిరెడ్డి, సత్తయ్య, బీజేపీ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, కుమార్ గౌడ్, మారేపల్లి శ్రీనివాస్, గంధం శంకర్, లింగం నాయక్, నాగేందర్, దూడపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం : సుగుర్తి జగదీశ్వర చారి



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికల నగారా మోగిన నేపద్యంలో బరిలో నిలిచే బిజెపి ఆశావహులతో పార్టీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి సోమవారం సమావేశం నిర్వహించారు.ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్రం ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సాధించిన ఓట్లను కార్యకర్తలు మరవకుండా కేంద్ర అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారాన్ని నిర్వహించి మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలనను ప్రజలకు వివరించాలని జగదీశ్వర చారి కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య, భూంరెడ్డి,మహేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,దిలీప్,కుంభం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సుగుణాకర్, కోతి రాజు, దేవేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100% జరిగేలా చూడాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని , పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు.ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీవీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 29 :** పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో 2012-13 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ఆదివారము పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు గౌరవంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పిల్లలు ఎదిగినపుడు తల్లితండ్రులకు పుత్రోత్సాహం ఎలాగో, అలాగే విద్యార్థులు ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయనాయ కులుగా ఎదిగినప్పుడే ఉపాధ్యాయు లుగా మేము సంతోషపడతామని హితవు పలికారు. ఇన్నాళ్ళైన చదువు నేర్పిన గురువులను గు ర్తుంచుకుని ఇ లాంటి కార్యక్ర మాన్ని ఏర్పరిచి నందుకు విద్యా ర్థులను అభినం దించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

## సనత్‌నగర్ పోలీసులు యువతకు కౌన్సిలింగ్




సనత్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసులు శనివారం రాత్రి ఒంటరిగా ఉన్న ప్రదేశాల్లో గుమికూడిన యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన యువకులపై కేసులు నమోదు చేసి, ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.కౌన్సిలింగ్ సందర్భంగా శ్రీనివాసులు ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని, అలాంటి పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. యువత రాత్రి ఒంటరి ప్రదేశాల్లో తిరగకుండా, సురక్షితమైన మరియు సానుకూలమైన పనులపై దృష్టి పెట్టాలని సూచించారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ వహించి, చట్టవిరుద్ధమైన లేదా ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

### పోగొట్టుకున్న 5చరవాణిల అందజేత.....!



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గత ఆరు నెలల క్రితం పోగొట్టుకున్న 5చరవాణిలను బాధితులకు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ సోమవారం అందజేశారు. మండలానికి చెందిన నూనె యశ్వంత్, తూర్పాటి రిషిక్, దస్తగిరి నరసయ్య, కర్ర ఆంజనేయులు, తమ్మనవేని రాజు అనే 5గురు వ్యక్తులు పోగొట్టుకున్న చరవాణిలను సిఐఈఆర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితులకు అప్పగించామని, ఎవరైనా తమ చరవాణిలు పోగొట్టుకుంటే వెంటనే సిఐఈఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ సూచించారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**-అధికార ప్రతినిధి బి.సుదర్శనం**



**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఐఆర్ఎస్, ఆదేశాల మేరకు హైదరాబాద్ కు చెందిన ఒమేగా హాస్పిటల్ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ గోదారిఖని నందు అక్టోబర్-5 (ఆదివారం) రోజున సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ఉన్న మాజీ ఉద్యోగులకు, ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రధానమైన, అత్యున్నతమైన వైద్య బృందం కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, యూరోలాజిస్ట్ డాక్టర్ లు హాజరవుతున్నారని, సెప్టెంబర్ - 29 తేది నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని, రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు మాత్రమే సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరానికి అనుమతించబడతారని, అధికారులకు ఉచిత వైద్య శిబిరం రోజు మధ్యాహ్నం3:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఓ.పి.చూడబనునని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### దుర్గాదేవి ఉత్సవాలకు రూ. 20వేల విరాళం

**- మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు**

**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దుర్గాదేవి ఉత్సవాలకు రూ. 5016/-ల నగదు, రూ.15 వేల విలువ చేసే అమ్మవారికి ముక్కు పుడుక విరాళముగా తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు అందించారు. సోమవారం గ్రామంలోని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల పూజలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతి రూపంలో కొలువైన దుర్గాదేవి కి పూజలు చేశారు. గ్రామ పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఓసీపీ-వన్ భద్రకాళి దేవాలయంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె. ప్రతిమ-పీవీరావు పూజలలో పాల్గొన్నారు. పూజారి సముద్రాల విజయ సారధి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాన్ని చల్లగా చూడాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపరవైజర్ కొప్పుల అనిత-రవీందర్ రావు, ఉపాధి ఏ.పి.ఓ పల్లె.మంజుల,స్థానిక నాయకులు ఉడుత శంకర్, జక్కుల చందన్ కుమార్, పబ్బ వెంకటేష్, జక్కుల మహేష్, నగునూరి సతీష్, ముక్కెర మోహన్, కెక్కర్ల మోహన్, సందవేనా కుమార్ పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఉత్సవాలకు రూ. 20వేల విరాళం

### - మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు



**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దుర్గాదేవి ఉత్సవాలకు రూ. 5016/-ల నగదు, రూ.15 వేల విలువ చేసే అమ్మవారికి ముక్కు పూడుక విరాళముగా తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు అందించారు. సోమవారం గ్రామంలోని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల పూజలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతి రూపంలో కొలువైన దుర్గాదేవి కి పూజలు చేశారు. గ్రామ పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఓసీపీ-వన్ భద్రకాళి దేవాలయంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె. ప్రతిమ-పీవీరావు పూజలలో పాల్గొన్నారు. పూజారి సముద్రాల విజయ సారధి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాన్ని చల్లగా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపరవైజర్ కొప్పుల అనిత-రవీందర్ రావు, ఉపాధి ఏ.పి.ఓ పల్లె.మంజుల,స్థానిక నాయకులు ఉడుత శంకర్, జక్కుల చందన్ కుమార్, పబ్బ వెంకటేష్, జక్కుల మహేష్, నగునూరి సతీష్, ముక్కెర మోహన్, కెక్కర్ల మోహన్, సందవేనా కుమార్, ధర్మల వర్షిత్, ముక్కెర వినయ్, కెక్కర్ల అరవింద్, చిలకల ఆదిత్య, బైన ఓదెలు, మైలారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన సింగరేణి కార్మికుని బిడ్డ.. డీఎస్పీగా ఎంపిక

### -గ్రూప్ - 1 పరీక్ష ఫలితాల్లో డీఎస్పీగా ఎన్నికైన గుడెల్లి సృజన



**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** నిన్న రాత్రి గ్రూప్ వన్ ఫలితాలు విడుదల కాగా రామగిరి మండల పరిధిలోని పన్నూరు గ్రామానికి చెందిన గుడెల్లి సృజన 35వ ర్యాంకు సాధించారు.ఇటీవల టీఎస్ పిఎస్ సీ గ్రూప్-1 పరీక్ష ఫలితాలలో 35వ ర్యాంకు సాధించిన రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు గుడెల్లి రాజేశం - రాణి కూతురు గుడెల్లి సృజన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డిఎస్పీగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సృజన డీఎస్పీగా ఎంపిక అవ్వడం పట్ల మాజీ జెడ్పిటిసి మేదరవేన శారద కుమార్ యాదవ్ , మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్ , చిందం రమేష్, విజ్జగిరి భూమన్న, చేలుకల జోహార్ తో పాటు పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## నూతన కలెక్టర్ గా ఎం.హరిత



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా నూతన కలెక్టర్ గా ఎం.హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ ఎం.హరితకు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పి.హెచ్.డి తేదీ మార్పు, ఎన్‌బిప్లేడే విధానం రద్దు చేయాలి


### - సింగరేణికి ఐఎన్టియూసి వినతి




**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 29:** అక్టోబర్.2 గాంధీ జయంతి రోజున వచ్చిన "దసరా" పండుగను మరుసటి రోజు 3 వ తేదీకి మార్చాలని, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఓసీపీ.1 ప్రాజెక్టు కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. అహింస రోజే జంతు హింస పండుగ రావడం, ముఖ్యంగా పి.హెచ్.డి రావడం తద్వారా కార్మికులు పండుగ మస్టర్ కోల్పోయి, ఆర్థికంగా నష్టపోతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని దసరా పండుగ తేదీని మార్పు చేయాలని వారు కోరారు. అలాగే ఎన్‌బి1 పేరిట వర్షం రానప్పటికీ వర్షం పేరిట ప్లేడే బంద్ చేయడం సరికాదని వారు ఆరోపించారు. నిరంతరం శ్రమిస్తూ, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ, అధిక లాభాలను సాధిస్తున్న కార్మికుల శ్రమను, సంస్థ పురోగతిని దృష్టిలో ఉంచుకోవాలని వారు యాజమాన్యాన్ని కోరారు. ఫలితంగా కేవలం ఒక్క ఓసీపీ.1 లోనే 15 లక్షల ఓబి, 8 లక్షల బొగ్గు ఉత్పత్తి నష్టం వాటిల్లుతుందని వారు వ్యాఖ్యానించారు. శ్రమించే కార్మికులు ఉత్సాహంగా ఉన్నప్పుడే, ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తారనే విషయాన్ని గమనించి, ఇప్పటికైనా పండుగ తేదీని మార్చాలని, అదేవిధంగా ఎన్‌బి ప్లేడే విధానాలకు స్వస్తి పలకాలని వారు ఆ ప్రకటనలో యాజమాన్యాన్ని కోరారు.

## సద్దుల బతుకమ్మను సంబరంగా జరుపుకోవాలే

**- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ**
**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలను సంతోషంగా జరుపుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ సంబరాలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలను జరుపుకుని ఆఖరున సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, మహిళలు జరుపుకునే గొప్ప పండుగ అని అన్నారు. భవిష్యత్‌లో కూడా బతుకమ్మ వేడుకలను ప్రతి మహిళ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మంథని నియోజకవర్గంలోని మహిళలకు, ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణ సాంప్రదాయ మహోత్సవం సద్దుల బతుకమ్మను ఆడబిడ్డలు ఆటపాటలు కోలాటాలతో అవధులు లేని ఆనందాలతో వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రార్థించారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**కమలాపూర్ ( ది క్రైమ్ న్యూస్)** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రశాంతంగా జరిగాయి. బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు బతకమ్మ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య గడిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకల సందర్భముగా ఉదయాన్నే మహిళలు బతకమ్మ ను రంగురంగుల పూలతో పేర్చారు. తీరక్క పూలతో బతకమ్మను అత్యంత సుందరంగా పెద్దదిగా పేర్చేందుకు మహిళలు పోటీపడ్డారు. బతుకమ్మ మధ్యన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరము పులిహోర తదితర వంటకాలతో నివేదనలు గావించి సాయంత్రం వేళలో ముఖ్య కూడళ్ల లోను దేవాలయాల్లోనూ బతుకమ్మలను ఉంచి లయబద్ధంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ అంటూ పాటలు పాడారు. బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరుగుతూ,లయబద్ధంగా చప్పట్లు చరస్తూ, బతకమ్మ పాటలతో మధురంగా పాడుతూ



ఆకట్టుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన పాత మిత్రులు స్నేహితులతో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గడిపారు. అనంతరము స్థానిక చెరువుల పథకంలను నిమజ్జనం చేసి పసుపు గౌరమ్మను ముత్తైదువలు చెంపలకు రాసుకుని తరించారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదములను ఒకరికొకరు ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి నమ్మా వాయనము అంటూ ఇచ్చి పుచ్చుకున్నారు. బతకమ్మ



ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొంగరాల రాజేష్





**ధర్మపురి, సెప్టెంబర్ 29, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరు కాపు యువత ఆధ్వర్యంలో మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా మొగిలి సతీష్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన బొంగరాల రాజేష్ ని మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పటేల్ మరియు మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి రాజేష్ తో పాటు మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శులుగా సాట్లపల్లి శ్రీధర్ పటేల్ గరుబ్, గుర్రం సమ్మయ్య పటేల్, మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి పవన్ పటేల్, జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మున్నూరు కాపు యువత మండల అధ్యక్షుడిగా సుంకం ప్రశాంత్ పటేల్ ని, బుగ్గారం పట్టణ మున్నూరు కాపు యువత అధ్యక్షులుగా భారతం గంగాధర్ పటేల్ వివిధ గ్రామ శాఖ కమిటీలను ఈ సమావేశంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వలవల ప్రవీణ్ కుమార్ పటేల్ మరియు మున్నూరు కాపు యువత సంఘం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ చింతపండు మహేందర్ పటేల్ మరియు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ మున్నూరు కాపు యువత జిల్లా ఉపాధ్యక్షులు పూదరి రమేష్ పటేల్, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి సోమేశెట్టి రమేష్ పటేల్, తదితరులు పాల్గొనగా వీరికి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామి వారి దర్శనార్థం సందర్శించి ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు అందించడం జరిగిందని పట్టణ మునూరు కాపు యువత పేర్కొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఊరేగింపు గోపాల కాలువలు

**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** శరన్నవరాత్రుల్లో భాగంగా మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా సోమవారం ఘనంగా ఊరేగించారు. వాడవాడల్లో ఉట్టి కట్టి గోపాల కాలువలు కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. తమ్మిచెరువు కట్టప్రముఖ క్రికెట్ కామెంటటర్లు మహావాది సుధీర్, విజయ్ లు భక్తి పాటలతో డ్యాన్స్ చేస్తూ అందరిని అలరించారు. దేవాలయంలో చక్రీ భజన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు నిరంతరం భజన కార్యక్రమం నిర్వహించడం ఈ ఆలయం యొక్క ఆనవాయితీగా చెప్పుకోవచ్చు. చక్రిభజన కార్యక్రమములో అన్ని వాడలకు చెందిన భజన పరులు రాత్రి 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంథని పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భజన బృందాలు పాలీల వాయిదా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు తాళం, గానం ఆపకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఒక సంప్రదాయం. ప్రతి భజన మండలికి రోజు రెండు గంటలు చొప్పున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు భక్తుల పాలిట కొంగు బంగారంగా భక్తుల్లో ఎంతో విశ్వాసం నెలకొంది. నియమ



నిష్టలతో అమ్మవారిని దర్శించుకుని కానుకలు సమర్పిస్తే అంతా శుభం జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అలాగే చివరి రోజున అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా భక్తులు ఆటపాటలతో నిత్యాలతో కోలాటాలతోఊరేగిస్తారు. అనంతరం చక్రి భజన కార్యక్రమం ఆలయంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు.

## కుల నిర్మూలన కోసం పోరాడుదాం

**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** జ్యోతిబాపూలే స్థాపించిన సత్య శోదక్ సమాజ్ ఆవిర్భవించిన 153 సంవత్సరాల సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈరోజు 29-09-2025.న సెంటనరీ కాలనీ లో కుల నిర్మూలన సదస్సు జరిగింది.ఈ సదస్సులో ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న, సి.పి.ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బి.అశోక్ లు పాల్గొన్ని మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారతదేశం లో ఉందన్నారు. నేటికీ ఇది సంక్లిష్టంగా ఉందని పరిస్థితులు మారినా కులం రూపాంతరం చెందుతున్నది కానీ నిర్మూలన కావడం లేదన్నారు. దేశంలో నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ సాగుతుందన్నారు. వ్యవస్థ ఏర్పరచిన స్వభావం వల్ల క్రింది స్థాయిలో కూడా కుల అసమానతల సాగుతున్నాయని. గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా కిరాయిలను ఇవ్వడానికి కులం పేరుతో నిరాకరిస్తున్నారని అన్నారు. శాఖాహారం, మాంసాహారం పేరుతో నిమ్న వర్గాలను దూరం పెడుతున్నారన్నారు . అందుకే కుల నిర్మూలన




కోసం వర్గ పోరాటం చేయాలన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ నాయకులు పులిపాక రమేష్ అధ్యక్షత వహించగా రాజనర్సు, నరసయ్య, పేద్దులు, ఇమామ్, రమేష్, పేరయ్య, లింగయ్య, శీను. తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి శోభాయాత్ర

**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంథని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో గోపాల కలవలు ఉత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయం వద్ద, మందాట ప్రాంతాలతో పాటు శ్రీలక్ష్మీ నారాయణ స్వామి గుడి వద్ద యువతీ, యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టారు. అమ్మవారి శోభాయాత్రలో భజనల తోపాటు యువతీ, యువకులు భక్తులు భక్తి గీతాలు నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆలయంలోని అమ్మవారి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా చక్రిభజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మల సయ్యాట...

## తమ్ముళ్ల తండ్లాట.




పెద్దపల్లి జిల్లాలో సద్దుల బతుకమ్మ నిర్వహణ తమ్ముళ్లకు తలనొప్పిగా మారింది. ప్రభుత్వం నుండి పండుగ నిర్వహణకు ఒక్క రూపాయి కూడా రాకపోవడంతో ప్రతిష్టాత్మకంగా సాగాల్సిన పండుగ నిర్వహణ సవాల్ గా మారింది. బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ ఆడపడుచులకు ఒక ప్రత్యేకమైన సెంటిమెంట్.బతుకమ్మ పండుగకు ఇవ్వాల్సిన రెండు చీరలు మహిళలకు రాకపోవడంతో అధికార పార్టీ నాయకులు తలలు పట్టుకున్నారు. ఆరు గ్యారంటీలతో అధికారం చేపట్టిన తర్వాత అనుకున్నంతగా మైలేజ్ రావడం లేదు. రైతులకు ఇస్తామన్న హామీలన్నీ అమలు కాకపోవడంతో ప్రభుత్వం పై వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతూనే ఉన్నది. మొన్నటిదాకా యూరియా దొరకక అన్నదాతలు ప్రభుత్వం మీద గుర్రుగా ఉన్నారు. ఇప్పుడు బతుకమ్మ పండుగ రావడంతో మొన్నటిదాకా రెండు చీరలు ఇస్తామన్న నాయకులు ఈ పనిలో కూడా పూర్తిగా విఫలమయ్యారు. ఇలా ప్రతి అంశంలోనూ ప్రభుత్వం మీద జనాల్లో వ్యతిరేకత పెరుగుతూనే ఉన్నది.ఇది చాలదన్నట్టు బతుకమ్మ పండుగ నిర్వహణకు ప్రభుత్వం కేవలం స్ట్రీట్ లైట్లను మాత్రమే కేటాయించడంతో ప్రజల్లో పూర్తిగా అభాసపాలవుతాం అన్న భయంతో తమ్ముళ్లే జేబులకు కన్నాలు పెట్టుకుంటున్నారు.ఎలాగైనా సద్దుల బతుకమ్మ పండుగను ఆర్భాటంగా నిర్వహించకపోతే రాబోయే ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయన్న సంగతిని గ్రహించి చోటామోటా నాయకులు తండ్లాట పడుతున్నారు. స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ ఖరారు కావడంతో ఇదే అదనగా ఆశావాహులు నిర్వహణ బాధ్యతను భుజానికి ఎత్తుకున్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఇక వీళ్లకు మిగిలింది ఇది ఒక్కటే.ఏది ఏమైనా పది సంవత్సరాలుగా రాజకీయ నిరుద్యోగులుగా ఉన్న తమ్ముళు పార్టీఅధికారం చేపట్టినా కూడా స్థానిక ఎన్నికలు జరపకపోవడంతో గడ్డుకాలాన్నే గడుపుతూ రావడం జరిగింది. ఇన్ని అవరోధాలను గట్టెక్కించడానికి ఇప్పుడు వీళ్ళ చేతుల్లో ఉన్న అవకాశం సద్దుల బతుకమ్మ నిర్వహణ మాత్రమే. ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతను బతుకమ్మ పండుగ నిర్వహణ ఏ మేరకు తగ్గిస్తుందో... బతుకమ్మ ఆశీర్వాదం వీళ్ళపై ఎలా ఉండబోతుందో తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాలి మరి.

## దుర్గాదేవికి ఉయ్యాలసేవ, గోమాత పూజలు.



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 29:** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా, సోమవారం స్తానిక గణేష్ నగర్ దుర్గాదేవి మండపంలో అమ్మవారి ఉయ్యాల సేవ, గోమాత పూజలు కన్నుల పండుగగా జరిగాయి. ఉదయం మండప నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో కమిటి సభ్యులు, మహిళలు, భక్తజనులు, ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఉయ్యాల సేవ నిర్వహించారు. తదనంతరం గోమాత పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో నిర్వాహక కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు, మహిళలు ఐరెడ్డి సంపత్ రెడ్డి, సభ్యులు రాంప్రసాద్, రాములు, మచ్చిరెడ్డి, అరెల్లి మల్లేశం, రఘు, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, అరెల్లి ప్రశాంత్, సాగర్ , భాస్కర్, తిరుపతి, శ్రీనివాస్, అవినాష్, భవాని, మాలదారులు, భక్తజనులు పాల్గొన్నారు.

## సేవాస్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం




**రామగిరి, సెప్టెంబర్ 29(ది క్రైమ్ న్యూస్):-** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ఓసీపి-టు లో ఎంవీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నాయిని సందీప్ రెడ్డి తల్లి నాయిని రజిత మూడవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించి అర్హులైన పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ క్లబ్ డైరెక్టర్ ఎల్లంకీ రామారావు సహకారంతో సందీప్ రెడ్డి తీసుకొన్న నిర్ణయం ద్వారా సమాజంలో అవసరమున్నవారికి తోడ్పడడం ద్వారా రజిత అమ్మ స్ఫూర్తి ఎల్లప్పుడూ నిలిచి ఉంటుందని తెలిపారు. రజిత అమ్మ తన జీవితకాలంలో సేవా భావంతో, అందరితో కలిసిమెలిసి జీవిస్తూ అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని ఎప్పుడూ కోరుకునేవారని కుటుంబ సభ్యులు గుర్తుచేసుకున్నారు. ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకే ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ,లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి , ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, డైరెక్టర్ బెల్లం శ్రీనివాస్, సర్వీస్ యాక్టివిటీ ఇంచార్జి టీవీ సురేష్ బాబు,రవీందర్ రెడ్డి, సది ,గ్రామస్థులు నాయిని సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాపారం

## గతేడాదితో పోలిస్తే ఈసారి ఉద్యోగుల జీతం ఎంత పెరగనుంది?



మార్చి నెల ముగియడానికి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు తమ జీతాల పెంపు కోసం ఎదురుచూస్తున్నారు. మార్చి 31, 2024 చివరి నాటికి కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలలో మదింపు ఫారమ్‌ల నింపడం ప్రారంభమవుతుంది. ఆ తర్వాత జీతాల పెంపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఏప్రిల్‌లో జీతం పెంపుపై ఉద్యోగులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈసారి మీ జీతం ఎంత పెరుగుతుందో తెలుసా? ఇంక్రిమెంట్ ఎంత అవుతుంది%ా%? ఇప్పుడు దీనికి సంబంధించి సర్వే వచ్చింది. ఆ వివరాలు ఏంటో తెలుసుకుందాం. కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్ సర్వే ప్రకారం.. కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్ ఇటీవలి సర్వే ప్రకారం.. భారతదేశంలో సగటు జీతం పెంపు 2024లో 9%గా ఉండవచ్చు. ఇది గత సంవత్సరం 9.2% కంటే స్వల్పంగా తక్కువ. డెలాయిట్ ఇండియా టాలెంట్ ఔట్‌లుక్ 2024 సర్వే కూడా దేశంలోని ప్రతి మూడింటిలో ఒకటి ఈ ఏడాది రెండంకెల వేతనాలు చెల్లించాలని యోచిస్తున్నట్లు వెల్లడించింది. అయితే సగటు జీతం పెంపు గతేడాది కంటే తక్కువగా ఉంది. బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ నాలెడ్జ్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ మినహా అన్ని రంగాలలో 2024 జీతాల పెంపు అంచనాలు కోవిడ్-పూర్వ స్థాయిల కంటే ఎక్కువగా ఉన్నాయి. కంపెనీలు జూనియర్ మేనేజ్‌మెంట్ ఉద్యోగులకు రెండంకెల జీతాలు పెంచవచ్చని సర్వే అంచనా వేసింది. కానీ అది పనితీరుపై ఆధారపడి ఉంటుంది. కంపెనీలు తమ బెల్ కర్వ్‌ల విషయంలో కఠినంగా మారవచ్చని, దీని వల్ల టాప్ రేటింగ్‌లు సాధించడం కష్టమవుతుందని డెలాయిట్ నివేదిక పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, “సగటు” రేటింగ్‌లతో ఉద్యోగులకు ఇచ్చిన దాని కంటే 1.8 రెట్లు వేతన పెంపుదలని అత్యుత్తమ ప్రదర్శనకారులు ఇప్పటికీ ఆశించవచ్చు. “సగటు కంటే తక్కువ” రేటింగ్‌లు ఉన్న ఉద్యోగులకు, జీతం పెరుగుదల గత సంవత్సరం కంటే తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. 2023లో 0.6%ఇ%తో పోలిస్తే 2024లో 0.4%ఇ%, 2024లో పదోన్నతి పొందే ఉద్యోగుల శాతం 12.3% నుంచి 11.5%కి తగ్గింది. సర్వే ప్రకారం, 2023 నాటికి సంస్థలు కీలక ప్రతిభను నిలుపుకోవడానికి ప్రమోషన్లలో 7.5% పెరుగుదలను కొనసాగించే అవకాశం ఉంది. ఏ రంగంలో అత్యధిక జీతాల పెంపు ఉంటుంది? ఆర్థిక సంస్థలు, ఇంజినీరింగ్, ఆటోమొబైల్, లైఫ్ సైన్సెస్‌లకు సంబంధించిన రంగాల్లో అత్యధిక జీతాల పెంపు ఉంటుందని మరో సర్వేలో తేలింది. లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌లలో 9.9% జీతాలు పెరిగాయని నివేదించబడింది. ఇ-కామర్స్ 9.2 శాతం, తయారీ 10.1 శాతం, జీతం, కన్సల్టింగ్, సర్వీసెస్, రిటైల్, టెక్నాలజీ వంటి కంపెనీలలో జీతాల పెరుగుదల తగ్గవచ్చు. అదే సమయంలో తయారీ రంగంలో జీతాలు సగటున 10.1% పెరుగుతాయని అంచనా.

## భారీగా పెరగనున్న ఎలక్ట్రిక్ వాహనాల ధరలు.. కారణమిదే..

ఆధునిక ఫీచర్లు, అందమైనలుక్‌తో ఆకట్టుకుంటున్న ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కొనుగోలుదారుల అభిరుచికి అనుగుణంగా వివిధ కంపెనీలు అనేక ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. కొనుగోలుదారులకు వివిధ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. నెలవారీ వాయిదాల పద్ధతిలో కూడా అందజేస్తున్నాయి. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 70 నుంచి వంద కిలోమీటర్ల మైలేజీ ఇస్తున్న ఈ వాహనాలకు డిమాండ్ కూడా భారీగా ఉంది. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం.. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ)కు ఇంత ఆదరణ పెరగడానికి పైన చెప్పిన కారణాలతో పాటు ఇంకో ముఖ్య విషయం కూడా ఉంది. అదే ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహం. పర్యావరణ పరిరక్షణ, పెట్రోలు వాడకం తగ్గించడం, సహజ వనరుల రక్షణ కోసం ఈ వాహనాల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆ వాహనాలను కొనుగోలు చేసిన వారికి సబ్సిడీ అందజేస్తుంది. ఇందుకోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు చేపట్టింది. పూర్తవుతున్నఫేమ్ గడువు.. ఫేమ్( ఎఫ్ఏఎమ్ఈ) 1, 2 పథకాల ద్వారా ఇప్పటివరకూ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు సబ్సిడీ అందజేసింది. మార్చి 31వ తేదీతో ఎఫ్ ఫేమ్-2 పథకం గడువు పూర్తవుతుంది. అనంతరం ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024 (ఈఎమ్ పీఎస్) అనే కొత్త పథకం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తుంది. దీని ద్వారా దాదాపు నాలుగు నెలల పాటు సబ్సిడీ అందజేస్తారు. అయితే కొత్త పథకం ద్వారా ఈవీలకు ఇచ్చే సబ్సిడీ తగ్గిపోతుందని, ఫేమ్ పథకాలతో పోల్చితే బాగా తక్కువ అని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. కొత్త పథకంలో సబ్సిడీపై కోత.. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐసీఆర్ ఏ) సర్వే ప్రకారం.. భారత ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ (ఈఎమ్ పీఎస్) వల్ల ఎలక్ట్రిక్ బైక్‌ల ప్రారంభ కొనుగోలు వ్యయం పెరుగుతుంది. చాలా వరకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైక్‌ల ధరలు దాదాపు పదిశాతం పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే ఎఫ్ ఏఎమ్ఈ 2 పథకంతో పోల్చినప్పుడు కొత్త పథకంలో సబ్సిడీలు తక్కువగా కేటాయించారు. ఈఎమ్ పీఎస్ అమలు.. భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ ఏప్రిల్ ఒకటి నుంచి జూలై 31వ తేదీ వరకూ నాలుగు నెలలు అమలులో ఉంటుంది. ఈ సమయంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర, త్రి చక్ర వాహనాలను కొనుగోలు చేసే వారికి సబ్సిడీగా అందించడానికి రూ.500కోట్లు కేటాయించారు. ద్విచక్ర వాహనాలపై గరిష్టంగా రూ.10 వేల సబ్సిడీని అందిస్తారు. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కోసం కేటాయించిన ఖర్చులో మూడింట రెండు వంతుల ప్రారంభ కొనుగోలు ఖర్చులు పెరుగుతాయి. ఇవి ఐసీఈతో నడిచే వాహనాల కంటే 70 శాతం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ధరలు పెరిగే అవకాశం.. ఫేమ్ 2 ఫ్రేమ్‌వర్క్ కింద ఐదేళ్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ టూ వీలర్‌ల చెల్లింపు వ్యవధి 5.5 సంవత్సరాలకు పొడిగించవచ్చు. దీనివల్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులు వాహనాల ధరలను పెంచి, వినియోగదారులకు సబ్సిడీ తగ్గిస్తారు. అయినప్పటికీ, ఐసీఈ వాహనాలతో పోల్చినప్పుడు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల వల్ల దీర్ఘకాలిక లాభాలు ఉన్నాయి. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకంద్వారాకూడా ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు ప్రోత్సహిస్తోంది. దీనివల్ల కూడా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దేశ పరిశ్రమలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల వినియోగం2025నాటికి 6నుంచి 8 శాతానికి పెరుగుతుందని ఐసీఆర్ఏ అంచనా వేసింది. ప్రస్తుతంఅదిసుమారుగా 5శాతంగా ఉంది.



# కార్లల్లో ఆ సమస్యలతో నరకం.. ముందుగానే గుర్తిస్తే మీ సొమ్ము పదిలం

భారతదేశంలో వేసవి కాలం ప్రారంభ దశలో ఉంది. ఈ ఏడాది ఎండలు ఎలా ఉంటాయో? అని చాలా మంది భయపడుతున్నారు. రాబోయే రోజుల్లో వేడిని ఎదుర్కోవడానికి మనమందరం సిద్ధం అవుతున్నాం. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఎండలు అధికంగానే ఉంటాయి. అధిక ఉష్ణోగ్రతల వల్ల మనుషులకే కాదు వాహనాలకు కూడా సమస్యలు తెచ్చిపెడతాయి. వేసవి కాలంలో మీరు మీ కారును సరిగ్గా చూసుకోకుంటే అది మీ కారు పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాగే కారు జీవితకాలాన్ని తగ్గిస్తుంది. వేసవి కాలంలో మీ కారును సరైన స్థితిలో ఉంచడానికి అనుసరించాల్సిన కొన్ని కీలక చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. ఆ చిట్కాలు ఏంటో ఓ సారి తెలుసుకుందాం. ఏసీ వేసవి కాలంలో మీ వాహనం యొక్క ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్ ఎక్కువగా ఉపయోగించాల్సి వస్తుంది. అందువల్ల కారు ఏసీకు సాధారణ నిర్వహణ అవసరం. స్లో కూలింగ్ వంటి సమస్యలను నివారించడానికి ట్రాప్ చేసిన వేడిని విడుదల చేయడానికి మీరు కారులోకి ప్రవేశించినప్పుడు విండోస్‌ను కిందకు తిప్పాలి. ఏసీను అత్యధిక ఫ్యాన్



సెట్టింగ్‌కు మార్చాలి. సరైన పనితీరు కోసం దాన్ని ఆన్ చేయడానికి ముందు కొంత సమయం వేచి ఉండం మంచిది. శీతలీకరణ స్థాయి వేసవి కాలంలో మీ కారులో సరైన లిక్విడ్ స్థాయిలను నిర్వహించడం చాలా అవసరం. వేసవిలో సాధారణ సమస్య అయిన ఇంజిన్ వేడెక్కడాన్ని నివారించడానికి శీతలకరణ చాలా ముఖ్యం. శీతలకరణ స్థాయిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. ముఖ్యంగా పాత కార్లలో, రేడియేటర్ సర్వీస్ చేయించి, లీక్స్ లేకుండా చూసుకోవాలి. ఇంజిన్ ఆయిల్ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఇంజిన్ ఆయిల్ తక్కువ అవుతూ ఉంటుంది. ముఖ్యంగా మన ఇంజిన్ ఆయిల్ పాతదయితే ఈ సమస్య అధికంగా ఉంటుంది. కాబట్టి సరైన చమురు స్థాయిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, అవసరమైనప్పుడు రీఫిల్ చేయడం చాలా ముఖ్యం. అలాగే పవర్ స్టీరింగ్, బ్రేక్, ట్రాన్సమిషన్ ఫ్లూయిడ్ లెవల్స్ను తనిఖీ చేయాలి. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే బాగు చేయించడం ఉత్తమం. టైర్ ఒత్తిడి వేసవి కాలంలో మీ కారు టైర్లకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. మీ కారు టైర్లను సరిగ్గా నిర్వహించకపోతే అవి త్వరగా పాడైపోతాయి. ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రత వల్ల టైర్లు పేలిపోయే ప్రమాదం ఉంది. రోడ్లు వేడిగా ఉండడం వల్ల మన కారు టైరులోని గాలి నిర్వహణ చాలా ముఖ్యం. బ్యాటరీజి వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు బ్యాటరీ వేడెక్కిపోతుంది. అందువల్ల మీ కారు బ్యాటరీ జీవితకాలాన్ని తగ్గిస్తుంది. అందువల్ల బ్యాటరీ సరిగ్గా ఛార్జ్ అవుతుందో లేదో తనిఖీ చేయడం మంచింది. బ్యాటరీ వాటర్ స్థాయిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. ప్రత్యేకించి పాత బ్యాటరీలలో తరచుగా వాటర్ టాప్-అప్స్ అవసరమవుతాయి. కొత్త వాహనాలు సాధారణంగా జీరో మెయింటెనెన్స్ బ్యాటరీలతో అమర్చి ఉంటే ఆవర్తన తనిఖీలు అవసరమవుతాయి.

## అత్యవసర పరిస్థితుల్లో ఆ తప్పులు వద్దు.. పర్సనల్ లోన్ తీసుకోవాలంటే ఈ టిప్స్ మస్ట్..!

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ధరలు నేపథ్యంలో మన అవసరాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అనుకోని ఖర్చుల దెబ్బకు చాలా మంది పర్సనల్ లోన్‌లను ఆశ్రయిస్తున్నారు. పెరుగుతున్న టెక్నాలజీ వల్ల ఆన్‌లైన్‌లో పర్సనల్ లోన్ కోసం అప్లై చేయడం చాలా ఈజీగా మారింది. సౌలభ్యం, యాక్సెసిబిలిటీ కారణంగా బాగా ప్రాచుర్యం పొందింది. అయితే లోన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు మీ అవసరాలకు సరిపోయే ఉత్తమ రేట్లు, నిబంధనలను కనుగొనడానికి వివిధ రుణదాతలను పరిశోధించాలని నిపుణులు చెబుతున్నారు. వడ్డీ రేట్లు, రీపేమెంట్ నిబంధనలు, ఫీజులు, అర్హత ప్రమాణాలు, కస్టమర్ రివ్యూలను చూడాలని సూచిస్తున్నారు. అలాగే మీరు రుణదాతను ఎంచుకున్న తర్వాత వారి అర్హత ప్రమాణాలను క్షుణ్ణంగా సమీక్షించాలి. ఈ ప్రమాణాలు క్రెడిట్ స్కోర్, ఆదాయం, ఉపాధి స్థితి, నివాసం వంటి అంశాలను సమీక్షిస్తాయి. ఈ నేపథ్యంలో పర్సనల్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం. డాక్యుమెంట్స్ గుర్తింపు రుజువు, చిరునామా రుజువు, ఆదాయ రుజువు (జీతం స్లిప్‌లు లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు). అప్పుడప్పుడు పన్ను రిటర్న్‌లు, రుణదాతకు అవసరమైన ఏవైనా ఇతర ఆర్థిక పత్రాలను కలిగి ఉండే అన్ని అవసరమైన పత్రాలను సిద్ధం చేయాలి. దరఖాస్తు ఫారమ్‌లు అన్ని పత్రాలు సేకరించిన తర్వాత ఆన్‌లైన్ ఫారమ్‌ను పూరించడం ప్రారంభించడానికి రుణదాత వెబ్‌సైట్‌కి వెళ్లి అప్లికేషన్ లింక్‌పై క్లిక్ చేయండి. మీ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సామాజిక భద్రత సంఖ్య, ఉద్యోగ వివరాలు, ఆదాయం, మీరు రుణం తీసుకోవాలనుకుంటున్న మొత్తం వంటి వ్యక్తిగత సమాచారాన్ని అందించమని మిమ్మల్ని అడుగుతారు. మీరు మీ ఆస్తులు, బాధ్యతలు, ఇప్పటికే ఉన్న అప్పులతో సహా మీ ఆర్థిక పరిస్థితి గురించి సమాచారాన్ని కూడా అందించాలి. రుణ నిబంధనలు లోన్ మొత్తం తిరిగి చెల్లించే వ్యవధితో సహా మీకు ఉత్తమంగా పనిచేసే లోన్ నిబంధనలను ఎంచుకోవాలి. ఎక్కువ రీపేమెంట్ పీరియడ్‌లు తక్కువ నెలవారీ వాయిదాలతో ఉంటాయి.



అయితే మొత్తం వడ్డీ ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. సమీక్షజి మీరు అందించిన మొత్తం సమాచారాన్ని జాగ్రత్తగా సమీక్షించాలి. మీ దరఖాస్తును సమర్పించే ముందు లోన్ నిబంధనలు, షరతులను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయాలి. మీరు అందించిన సమాచారాన్ని ధ్రువీకరించడానికి కొంతమంది రుణదాతలు మీరు సపోర్టింగ్ డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆమోదం మీ దరఖాస్తును సమర్పించిన తర్వాత రుణదాత మీ సమాచారాన్ని సమీక్షించి నిర్ణయం తీసుకుంటారు. ఈ ప్రక్రియ రుణదాత విధానాలపై ఆధారపడి కొన్ని నిమిషాల నుండి కొన్ని రోజుల వరకు ఎక్కడైనా పట్టవచ్చు.


## వాట్సాప్‌లో మరో కొత్త ఫీచర్.. పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పేకు కష్టాలు మొదలైనట్లేనా!




వాట్సాప్ ప్రపంచంలోని అతిపెద్ద సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటి. దీనితో కుటుంబం, స్నేహితులతో కనెక్ట్ అవ్వడమే కాకుండా ఇతర పనులు కూడా చేయవచ్చు. వాట్సాప్‌లో యూపీఐ ద్వారా చెల్లించే ఎంపికను కూడా పొందవచ్చు. భారతదేశం యూపీఐ చెల్లింపు సేవ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. పేటీఎం, ఫోన్‌పే, గూగుల్ పే వంటి పెద్ద యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌లతో పోలిస్తే వాట్సాప్ కొంచెం వెనుకబడి ఉంది. కానీ వాట్సాప్ కొత్త ఫీచర్‌తో ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వాట్సాప్ యూపీఐ చెల్లింపు సేవ వినియోగదారులలో అంతగా ప్రాచుర్యం పొందలేదు. దీని వినియోగదారు ఇంటర్‌ఫేస్ ప్రజల దృష్టిని ఆకర్షించడంలో విఫలమైంది. నివేదిక ప్రకారం.. కంపెనీ యూపీఐ ద్వారా చెల్లింపును సులభతరం చేసే కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతోంది. రాబోయే కొద్ది వారాల్లో దీనిని సాధారణ ప్రజలకు విడుదల చేయవచ్చు. వాట్సాప్ కొత్త ఫీచర్లు, అప్‌డేట్‌లపై నిఘా ఉంచే పోర్టల్ అయిన ప్రకారం.. క్యూఆర్ కోడ్ ద్వారా యూపీఐ చెల్లింపు చేసే ఫీచర్ కోసం వాట్సాప్ బీటా వెర్షన్‌లో విడుదల అయ్యింది. ప్రజలు కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా చెల్లింపు చేయడం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. అయితే ఈ విషయాన్ని వాట్సాప్ అధికారికంగా ధృవీకరించలేదు. కోడ్ స్కానర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. దీనిలో, కోడ్‌ను స్కాన్ చేయడానికి ఒక చిహ్నం చాట్‌లోనే కనిపిస్తుంది. ఈ ఫీచర్ అందుబాటులో ఉంటే మీరు చెల్లింపు చేయడానికి వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు లేదా అనేక దశలను అనుసరించాల్సిన అవసరం లేదు. మీరు చాట్ నుండి నేరుగా కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా యూపీఐ చెల్లింపు చేయవచ్చు. పేటీఎం, ఫోన్‌పే కోసం సవాలు: వాట్సాప్ కొత్త యూపీఐ ఫీచర్ మెటా యాప్‌లో వినియోగదారుల సంఖ్యను పెంచుతుంది. వాట్సాప్ దేశంలోని అతిపెద్ద మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటి. ప్రజలు వాట్సాప్ యూపీఐ చెల్లింపు సేవను పెద్ద సంఖ్యలో ఉపయోగించడం ప్రారంభిస్తే, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్ పే వంటి పెద్ద యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌ల సమస్యలు పెరగవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపు చేయడం సులభం: క్యూఆర్ కోడ్ స్కానర్ సత్వరమార్గాన్ని బీటా వెర్షన్ 2.24.7.3లో కనుగొనవచ్చు. ప్రస్తుతం ఎంచుకున్న వినియోగదారులు మాత్రమే దీన్ని ఉపయోగిస్తారు. కెమెరా, సెర్చ్ ఐకాన్‌తో పాటు, ప్రధాన చాట్ ఇంటర్‌ఫేస్‌లో క్యూఆర్ కోడ్ స్కానర్ ఎంపిక అందుబాటులో ఉంటుంది. వాట్సాప్ తన యాప్‌లోనే కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లింపు చేసే సౌకర్యాన్ని అందిస్తుంది. మీరు ఇతర యూపీఐ ఖాతాలకు వెళ్లవలసిన అవసరం లేదు. వాట్సాప్ యూపీఐలో కొత్త ఫీచర్లను తీసుకురావడం ఉద్దేశ్యం వినియోగదారుల యూపీఐ నమోదును ప్రోత్సహించడం. యూపీఐ ప్రపంచంలోనే అతిపెద్ద చెల్లింపు సేవా పద్ధతిగా మారుతోంది. ఇది భారతదేశంతో సహా ప్రపంచంలోని ఇతర దేశాలలో కూడా ఉపయోగించబడుతుంది. వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా కూడా ఆదరణ ఉంది. అటువంటి పరిస్థితిలో ప్రపంచం నలుమూలల నుండి యూపీఐ వినియోగదారులు వాట్సాప్ సేవను ఉపయోగిస్తే, కంపెనీ మాత్రమే ప్రయోజనం పొందుతుంది. యూపీఐలో ప్రతి నెలా అనేక బిలియన్ రూపాయల విలువైన లావాదేవీలు జరుగుతాయి. డిజిటల్ లావాదేవీలలో ఇది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ కోసంఎక్కువగా ఉపయోగించబడుతుంది. మరోవైపు, వాట్సాప్‌కుకోట్లాది మంది వినియోగదారులు ఉన్నారు. వారు కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టినప్పుడు వాట్సాప్ యూపీఐకి మారవచ్చు.

## టీడీఎస్ అంటే ఏమిటి? దీన్ని ఉద్యోగి జీతంలో ఎందుకు కట్ చేస్తారు? వాపసు ఎలా పొందాలి?

మీరు గురించి చాలాసార్లు విని ఉంటారు. అంటే మూలం వద్ద పన్ను మినహాయించబడినది. కానీ మీరు దాని గురించి తెలుసుకోవడానికి ఎప్పుడూ ప్రయత్నించి ఉండకపోవచ్చు. టీడీఎస్ ఎప్పుడు కట్ అవుతుంది? ఇది ఉద్యోగులందరికీ వర్తిస్తుందా? జీతం నుండి ఎంత శాతం తీసివేయబడుతుంది. అలాగే దానిని రిటన్ తీసుకునేందుకు ప్రక్రియ ఏమిటి? ఇందుకు సంబంధించి వివరాలు తెలుసుకుందాం. తద్వారా మీ ఆదాయాల నుండి తీసివేయబడిన మొత్తం గురించి మీకు ముఖ్యమైన సమాచారం ఉంటుంది. 1.అంటే ఏమిటి? అనేది ఆదాయపు పన్ను మరొక ట్యాక్స్ రూపం అనే చెప్పాలి. వివిధ ఆదాయ వనరులపై టీడీఎస్ వర్తిస్తుంది. ఉదాహరణకు.. జీతం, ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా ఏదైనా పెట్టుబడిపై వచ్చే వడ్డీపై ప్రభుత్వం ద్వారా పన్ను వసూలు చేస్తుంది. అయితే, ప్రతి ఆదాయ వనరులకు టీడీఎస్ వర్తించదు. ఇందుకోసం ఆదాయపు పన్ను శాఖ కొన్ని నిబంధనలను రూపొందించింది. 2. ఎవరికి వర్తిస్తుంది? టీడీఎస్ కింద ఆదాయ వనరుల జాబితా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 192 నుండి 194 వరకు భాగస్వామ్యం చేయబడింది. ఇది టీడీఎస్ ఎప్పుడు తీసివేయడం జరుగుతుందో తెలియజేస్తుంది. జీతం ఆదాయం చెల్లింపు, పీఎఫ్ ముందస్తు ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై పొందిన వడ్డీ, బీమా కంపెనీ మెచ్యూరిటీ, లాటరీలో పొందిన మొత్తం లేదా గుర్రపు పందెం వంటి క్రీడలపై గెలిచిన జాక్‌పాట్, కొన్ని ప్రభుత్వ పథకాలపై పొందిన ప్రయోజనాలపై టీడీఎస్ వర్తిస్తుందని గుర్తించుకోండి. 3.జీతం నుండి ఎంత శాతం టీడీఎస్ కట్ అవుతుంది. టీడీఎస్ రేట్లు ఒక శాతం నుండి 30 శాతం వరకు ప్రారంభమవుతాయి. జీతంపై టీడీఎస్ గురించి మాత్రమే మాట్లాడినట్లయితే, ఆదాయ స్లాబ్ ప్రకారం.. వ్యక్తి మొత్తం ఆదాయంపై 10శాతం టీడీఎస్ విధించబడుతుంది. అదే సమయంలో ఫిక్స్‌డ్




డిపాజిట్ మెచ్యూరిటీపై 10 శాతం వరకు టీడీఎస్ చెల్లించాలి. కస్టమర్ తన పాన్ కార్డ్ సమాచారాన్ని బ్యాంకుకు ఇవ్వకుంటే 20 శాతం టీడీఎస్ ఛార్జ్ చేస్తారు. 4. టీడీఎస్ వాపసు ప్రక్రియ ఏమిటి? ఆదాయపు పన్ను శాఖ ప్రజలకు టీడీఎస్ రీఫండ్ సదుపాయాన్ని కూడా కల్పించింది. సేకరించిన టీడీఎస్‌ని ఉపసంహరించుకోవడానికి మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేసి, ఫారమ్ 15ని బ్యాంక్‌కి సమర్పించాలి. దీని తర్వాత బ్యాంక్ తన వివరాలను ఆదాయపు పన్ను శాఖకు ఇస్తుంది. ఆదాయపు పన్ను శాఖ మీ స్థితిని తనిఖీ చేస్తుంది. ఈ విధంగా టీడీఎస్‌లో తీసివేయబడిన మొత్తాన్ని పొందవచ్చు. ఈ సమాచారాన్ని కూడా ఆన్‌లైన్‌లో కూడా చూడవచ్చు. 5. టీడీఎస్‌కి సంబంధించిన ఏ సమాచారం తప్పనిసరిగా ఉండాలి? ఒక వ్యక్తి టీడీఎస్ కట్ అవుతుంటే అతను కొన్ని నిర్దిష్ట విషయాల గురించి తెలుసుకోవడం ముఖ్యం. ఇలా సంబంధిత ఆర్థిక సంవత్సరంలో తగ్గించబడిన టీడీఎస్ రేటు ఎంత. టీడీఎస్ లేదా ఐటీఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ, టీడీఎస్ చెల్లింపు కోసం చివరి తేదీ, టీడీఎస్ రిటర్న్‌లను ఫైల్ చేయడానికి నిబంధనలు, షరతుల గురించి తెలుసుకోవడం ముఖ్యం.

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !



ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు

## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం



**హైదరాబాద్,సెప్టెంబర్29:** సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్ధిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

**తిరుమల,సెప్టెంబర్29:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలా ధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమి చ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడు మ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహార తులు సమర్పించి స్వామివారిని దర్శిం చుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతు డుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రి వాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణర థంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు.

# సరవస్వతీ దేవిగా కనకదుర్గమ్మ

## ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

**విజయవాడ,సెప్టెంబర్29:** ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే



యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

# సూర్యకుమార్ యాదవ్ గొప్ప మనసు



ఆసియా కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను భారత్‌చిత్తుచేసిన విషయం తెలిసిందే. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కుతూ పాక్‌ను ఓడించిన టీమ్‌ఇండియా.. రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి ఆసియాకప్‌ను సగర్వంగా ముద్దాడింది. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితిలో భారత్ తమ సత్తాఏంటో చేతల్లో చూపెట్టింది. ఈ విజయంతో ఆటగాళ్లు ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఈ సందర్భంగా టీమ్ ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్ టోర్నమెంట్ ఆడినందుకు తనకు వచ్చే మ్యాచ్ ఫీజును భారత సైన్యానికి, పహల్గామ్ ఉగ్రదాడి బాధితుల కుటుంబాలకు విరాళంగా ఇవ్వనున్న ట్లు ప్రకటించారు. విజయం అనంతరం సూర్య కుమార్ యాదవ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'ఈ టోర్రమెంట్ ద్వారా నాకు వచ్చే మ్యాచ్ ఫీజును సాయుధ దళాలకు, పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు సాయం చేయడానికి దానం చేయాలని నిర్ణయించుకున్నాను. జై హింద్' అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు సూర్య కుమార్ యాదవ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఇది కద నిజమైన దేశభక్తి అంటే..' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తు న్నారు. భారత టీ20 ఆటగాళ్లు ఒక్కో మ్యాచ్‌కు రూ.4 లక్షల వరకూ అందుకుంటారు. ఈ లెక్కన 2025 ఆసియా కప్‌లో ఏడు మ్యాచ్‌లకు గానూ సూర్య కుమార్ యాదవ్‌కు రూ.28 లక్షలు అందుకోనున్నారు. ఈ మొత్తాన్ని ఇండియన్ ఆర్మీ, పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అందించనున్నారు.

# ఆసియా కప్ విజేత భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా ఎన్ని కోట్లంటే



ఆసియా కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను భారత్‌చిత్తుచేసింది. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కుతూ పాక్‌ను ఓడించిన టీమ్‌ఇండియారికార్డు స్థాయిలో తొమ్మిదో సారి ఆసియా కప్‌ను సగర్వంగా ముద్దాడింది. దీంతో టీమ్‌ఇండియాపై ప్రశంసల వర్షం కురుస్తోంది. జట్టు విజయంపై భారత క్రికెట్ బోర్డు కూడా తన సంతోషాన్ని పంచుకుంది. ఈ సందర్భంగా కీలక ప్రకటన చేసింది. ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు భారీ నజరానా ప్రకటించింది. రూ.21 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఆటగాళ్లతోపాటూ సహాయ సిబ్బందికి కూడా అందించనున్నట్లు తెలిపింది. ఖాళీ చేతులతోనే టీమ్ ఇండియా సెలబ్రేషన్స్. ఆసియా కప్ టీ20 టోర్నీలో విజేతగా నిలిచిన టీమ్‌ఇండియా.. ట్రోఫీని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించిందిఖాళీ చేతులతోనే విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. ఫొటోలకు ఫోజులిచ్చిన అనంతరం టీమ్‌ఇండియా జట్టు అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆసియాకప్‌లో భారత్ విజయదుందుభి మోగించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను పాతరేస్తూ ఫైనల్లో అదరగొట్టింది. టోర్నీలో ముచ్చటగా మూడోసారి దాయాదిని మట్టికరిపించిన టీమ్ ఇండియా దుబాయ్ నడిగడ్డపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించింది. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితిలో భారత్ తమ సత్తాఏంటో చేతల్లో చూపెట్టింది. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కుతూ పాక్‌ను ఓడించిన టీమ్‌ఇండియా%ా%రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి ఆసియాకప్‌ను సగర్వంగా ముద్దాడింది. టోర్నీలో అపజయమన్నదే లేకుండా సాగిన టీమ్‌ఇండియా.. ఆదివారం చిరకాల ప్రత్యరితో ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో ఆ జట్టును 5 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. పాక్ నిర్దేశించిన 147 పరుగుల ఛేదనను భారత్ 19.3 ఓవర్లలో పూర్తిచేసింది.

# పీసీబీ చీఫ్ తీరుపై బీసీసీఐ ఆగ్రహం



ఆసియా కప్ ఫైనల్లో ఓ నాటకీయ పరిణామం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఫైనల్లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించగా.. ట్రోఫీని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించింది . దీంతో ఆసియా కప్, పతకాలతో నఖ్వీ అక్కడి నుంచి వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నఖ్వీ తీరుపై బీసీసీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ.. మన దేశానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్న వ్యక్తి నుంచి భారత జట్టు ట్రోఫీని స్వీకరించలేదని తెలిపారు. అంతమాత్రాన ఆయన ట్రోఫీని, పతకాలను తన హోటల్‌కు ఎలా తీసుకెళ్తారు..? అంటూ ప్రశ్నించారు. ఇది ఊహించని పరిణామం అని పేర్కొన్నారు. దీనిపై నవంబర్ మొదటి వారంలో దుబాయ్ వేదికగా జరిగే ఐసీసీ సమావేశంలో ఈ విషయంపై గట్టిగా నిరసన తెలుపుతామని ఆయన వెల్లడించారు. నఖ్వీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు పాక్ అంతర్గత మంత్రి కూడా. దీంతో ఆయన తీరు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆసియా కప్ టీ20 టోర్నీలో విజేతగా నిలిచిన టీమ్‌ఇండియా.. ట్రోఫీ ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించింది ఖాళీ చేతులతోనే విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. ఫొటోలకు ఫోజులిచ్చిన అనంతరం టీమ్‌ఇండియా జట్టు అక్కడి నుంచి వెళ్లిపోయింది.

# తిలక్ అజేయ అర్ధ శతకం



ఆసియా కప్ ఫైనల్లో అజేయ భారత్ జయభేరి మోగించింది. ఊహించిన దానికంటే ఉత్కంఠగాసాగిన టైటిల్ పోరులో తిలక్ వర్మ (69 నాటౌట్)వీరోచిత పోరాటంతో ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. మునివేళ్లపై నిలబెడుతూ సాగిన పోరులో భారత్. తిలక్ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. సంజూ శాంసన్ (24), శివం దూబే(33)లతో అర్ధ సెంచరీ భాగస్వామ్యాలు నెలకొల్పిన తిలక్.. రవుఫ్ వేసిన చివరి ఓవర్లో సిక్సర్‌తో విజయాన్ని ఖాయం చేశాడు. ఒకే రన్ అవసరంకాగా.. రింకూ సింగ్(4 నాటౌట్) బౌండరీ బాదడంతో తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది. లీగ్ దశ సూపర్ 4లో అలవోకగా నెగ్గిన టీమిండియాకు ఫైనల్లో పాకిస్థాన్ నుంచి గట్టిపోటీ ఎదురైంది. ఛేదనలో టోర్నీ ఆసాంతం అదరగొట్టిన అభిషేక్ శర్మ(5) ఫైనల్లో ఉసూరుమనిపించాడు. పెద్ద షాట్లతో విరుచుకుపడాలనుకున్న అభిని పాక్ పేసర్ ఫహీం స్లో డెలివరీతో బోల్తాకొట్టించాడు. ఆ కాసేపటకే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(1) లాంగాఫ్‌లో షాట్‌కు యత్నించి సల్మాన్ అఘా చేతికి దొరికాడు. దాంతో..2.3 ఓవర్లలో 10 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. గిల్(5 నాటౌట్) సైతం ఫహీం ఓవర్లోనే రవుఫ్ చేతికి దొరికాడు.. అయినా సరే తిలక్ వర్మ (1నాటౌట్) ఒత్తిడిలోననూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సంజూ శాంసన్(24) ఔటయ్యాడు. అబ్రార్ ఓవర్లో బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా సంజూ ఆడిన బంతిని ఫఖర్ చక్కగా అందుకున్నాడు. దాంతో.. 57 పరుగుల విలువైన భాగస్వామ్యానికి తెరపడింది.

# సెలబ్రిటీలకు షాక్ ఇవ్వబోతున్న ఈడీ




ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలువురు క్రీడాకారులతో పాటు నటీనటులకు చెందిన రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర ఏజెన్సీ ఈ చర్యలు తీసుకోబోతున్నది. ఆ కంపెనీ నుంచి వచ్చిన డబ్బులను చాలామంది సెలబ్రిటీలు ఉపయోగిస్తున్నట్లుగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని ఈడీ అధికారులు పేర్కొన్నారు. చట్టం ప్రకారం.. అటాచ్ చేయబడే ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లోనూ అనేక ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించడాన్ని చట్టం దృష్టిలో 'క్రిమినల్ ఇన్‌కం' ఈడీ పరిగణిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీల నుంచి వచ్చిన ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించి అనేక మంది సెలబ్రిటీలు ఆస్తులను కొనుగోలు చేస్తున్నారని ఏజెన్సీ దర్యాప్తులో తేలింది. ఈడీ నిఘాలో ఉన్న ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లో ముఖ్యంగా యూఏఈలో స్థిరచరాస్తులు ఉన్నాయి. ప్రస్తుతం సెంట్రల్ ఏజెన్సీ ప్రస్తుతం ఆస్తులను పరిశీలిస్తుండగా.. త్వరలోనే తాత్కాలిక అటాచ్‌మెంట్ కోసం ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అవసరమైన ఆమోదం కోసం ఈ ఆర్డర్ పీఎంఎల్ఏ అథారిటీకి పంపనున్నారు. ఆమోదం లభిస్తే ప్రత్యేక కోర్టులో ఈడీ చార్జిషీట్ దాఖలు చేయనున్నది. ఆయా ఆస్తులను శాశ్వతంగా జప్తు చేయనున్నారు. అయితే, గత కొద్దిరోజులుగా ఈడీ పలువురు ప్రముఖ క్రికెటర్లతో పాటు సినీ నటులను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈడీ జాబితాలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఉతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్, తృణమూల్ కాంగ్రెస్ (%టీజ%) మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా పేర్లు సైతం ఉన్నారు. అదే సమయంలో పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం ఈడీ రాడార్‌లో ఉన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వారిని కూడా ఈడీ ప్రశ్నించింది. పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద ఏజెన్సీ ప్రశ్నిస్తోంది. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా ఈడీ పరిశీలిస్తున్నది. ఈడీ ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీని ఎలా సంప్రదించారు? ఏ ఛానెల్ ద్వారా (హవాలా/బ్యాంకింగ్) చెల్లింపు జరిగింది? భారతదేశంలో లేదా విదేశాల్లో చెల్లింపులు జరిగాయా? ఆర్థిక లావాదేవీ సమయంలో భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని తెలుసా? అని ఈడీ ఆయా సెలబ్రెటిలను ప్రశ్నించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం ఉపయోగించే ప్లాట్‌ఫారమ్‌లు, కంపెనీల నుంచి పొందిన ఎండార్స్‌మెంట్ ఫీజుల ద్వారా సంపాదించిన ఏదైనా ఆస్తి నేరం మార్గంలో వచ్చిన ఆదాయమేనని ఈడీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏజెన్సీ ఆయా ఆస్తులను స్వాధీనం చేసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోనున్నది. బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా సైతం భారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఆమెకు సైతం సమన్లు జారీ చేసింది. ఊర్వశి విదేశీ పర్యటనలో ఉన్నందున ఈడీ విచారణకు హాజరు కాలేదు. అదే సమయంలో పలువురు ఆటగాళ్లతో పాటు నటీనటులు వాంగ్మూలం ఇవ్వలేదు. భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ నియంత్రణలో ఉంది. ద్వీప దేశమైన కురాకోలో నమోదైన కంపెనీ. వెబ్‌సైట్, మొబైల్ యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంది. రూ.వేల కోట్ల విలువైన బెట్టింగ్ జరిగే ఈ ప్లాట్‌ఫారమ్‌పై ఇప్పటి వరకు ఈడీ నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ, ఇటీవల భారత ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ ఒక చట్టాన్ని చేసింది. ఓ అంచనా ప్రకారం.. నిషేధానికి ముందు భారతదేశంలో దాదాపు 22 కోట్ల మంది వినియోగదారులు వివిధ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారు. ఇందులో యాక్టివ్‌గా ఉండేవారని సమాచారం.

# మీరు జీఎస్టీ రేటు తగ్గింపు వల్ల ప్రయోజనం పొందుతున్నారా




ఇటీవల ప్రభుత్వం వస్తువులు, సేవల పన్ను రేట్లను తగ్గించింది. దీని వలన టీవీలు, ఎయిర్ కండిషనర్లు, కార్లు వంటి ప్రధాన వస్తువులు తక్కువ ధరకు లభిస్తాయి. ముఖ్యంగా దీపావళి వంటి పండుగల సమయంలో ఈ డిస్కౌంట్లు అందరికీ శుభవార్తగా చెప్పొచ్చు.ని సరళీకృతం చేయడంతో పాటు సులభంగా ఖర్చు చేయడాన్ని ప్రోత్సహించడానికి, ఆర్థిక వ్యవస్థను పెంచడానికి ప్రభుత్వం వడ్డీ రేట్లను కూడా తగ్గించింది. కానీ ప్రశ్న ఏమిటంటే. ఈ తగ్గింపుల నుండి సాధారణ కొనుగోలుదారులు నిజంగా ప్రయోజనం పొందుతున్నారా ఇప్రమా దాలు ఉండవు.. ఎయిర్ బ్యాగ్ వ్యవస్థ.. కొత్త టెక్నాలజీ.భారీగా తగ్గిన టీవీఎస్ బైక్, స్కూటర్ల ధరలుఅక్కడ అక్టోబర్ 6 వరకు పాఠశాలలకు సెలవులు!నేటి నుండి వరుసగా 10 రోజులు బ్యాంకులు బంద్.. ఎందుకో తెలుసా..? 2.0 లో ఏ మార్పులు వచ్చాయి?సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చేలా జీఎస్టీ రేట్లను మూ డు సాధారణ శ్లాబ్‌లుగా సవరించారు. 5%, 18%, 40%. పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం, వినియోగదారులకు ఉపశమనం కల్పించడం దీని లక్ష్యం. ముఖ్యంగా మందులు, పాలు వంటి ముఖ్యమైన వస్తువులపై పన్నులు తగ్గింపు ఉన్నాయి. అదేవిధంగా ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్లు, కార్లు వంటి ఖరీదైన వస్తువులపై కూడా పన్నులు తగ్గించారు. ఉదాహరణకు చిన్న కార్లు రూ.40,000 నుండి రూ.75,000 వరకు చౌకగా మారాయి. ద్విచక్ర వాహనాలపై పన్ను తగ్గింపు వాటి ధరలను రూ.7,000 నుండి రూ.18,800 వరకు తగ్గించింది. తగ్గింపు తర్వాత ధరలు తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ, రిటైలర్లు, బ్రాండ్లు గరిష్ట రిటైల్ ధర) పెంచడం ద్వారా దీనిని దాచడానికి ప్రయత్నిస్తారు. ఉదాహరణకు ఎయిర్ కండిషనర్ అమ్మకపు ధర తగ్గుతుంది. కానీ దాని పెరుగుతుంది. ఇది దుకాణదారులు పెద్ద తగ్గింపును అందిస్తున్నట్లు కనిపించడానికి సహాయపడుతుంది. అయితే కస్టమర్‌కు వాస్తవ పొదుపు తక్కువగా ఉంటుంది. 2018-19లో జీఎస్టీ తగ్గింపు నుండి వాస్తవానికి 20% కొనుగోలుదారులు మాత్రమే ప్రయోజనం పొందారని ఒక సర్వే వెల్లడించి ంది. మిగిలిన వారు పొదుపులను బ్రాండ్లు లేదా దుకాణదారులు ఉంచుకున్నారని భావించారు. పండుగల సమయంలో జాగ్రత్త అవసరం: జీఎస్టీ తగ్గింపు షాపింగ్ ఉత్సాహాన్ని పెంచుతు ంది. పండుగ డిస్కౌంట్లు, ఆఫర్లు కూడా చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. అయితే ఈ సమయంలో షాపింగ్ చేయడానికి తొందరపడ టం మంచిది కాదు. మీ ఆదాయం గణనీయం గా పెరగలేదు కాబట్టి, క్రెడిట్ కార్డులు లేదా ఎక్కువగా ఆధారపడటం తరువాత ఆర్థిక భారంగా మారవచ్చు. ధరలు తక్కువగా కనిపిస్తున్నాయని ఎక్కువ ఖర్చు చేయవద్దు. జీఎస్టీ తగ్గింపులో ప్రయోజనం ఉంది. కానీ జాగ్రత్తగా ఉండటం ముఖ్యం.తగ్గింపు తర్వాత వస్తువులు చౌకగా మారాయి. కానీ మీరు జాగ్రత్తగా షాపింగ్ చేయాలి. దుకాణదారుల ధరల మార్పులు, మార్కెటింగ్ వ్యూహాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. షాపింగ్ చేసే ముందు ధరలను సరిపోల్చండి. మీకు అవసరమైనంత మాత్రమే ఖర్చు చేయండి. సెలవుల ఆనందం తరువాత అప్పుల భారంగా మారకుండా ఉండటానికి క్రెడిట్ లేదా తెలివిగా ఉపయోగించండి.

# ఈ ఆదాయానికి ప్రత్యేక పన్ను మినహాయింపు లేదు.




సెక్షన్ 87%ూ% కింద ప్రత్యేక పన్ను రాయితీ స్వల్పకాలిక మూలధన లాభాలకు వర్తించదని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది. ఇందులో షేర్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం కూడా ఉంటుంది. ఈ రాయితీని క్లెయిమ్ చేసిన పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న పన్నును చెల్లించడానికి డిసెంబర్ 31, 2025 వరకు గడువు పొడిగించారు. అయితే బకాయి ఉన్న పన్నుపై వడ్డీని మాఫీ చేస్తారు. ఈ విషయంపై ఆ శాఖ ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ "ప్రత్యేక పన్ను రేటుకు లోబడి ఉన్న ఆదాయం" కోసం సెక్షన్ 87%ూ% కింద అనేక మంది పన్ను చెల్లింపుదారులు పన్ను రాయితీని క్లెయిమ్ చేశారని పేర్కొంది. ఈ క్లెయిమ్‌లలో కొన్నింటిని మొదట ఆమోదించినప్పటికీ, నిబంధనల ప్రకారం రాయితీ అనుమతించలేమని ఆ శాఖ తరువాత దానిని రద్దు చేసింది. దీని ఫలితంగా ఆ పన్ను చెల్లింపుదారులకు అదనపు పన్ను బాధ్యత ఏర్పడింది. బకాయి ఉన్న పన్నును చెల్లించమని వారికి నోటీసులు జారీ సంబంధిత పన్ను చెల్లింపుదారులు డిసెంబర్ 31, 2025 నాటికి తమ బకాయి ఉన్న పన్నును చెల్లిస్తే, చెల్లించాల్సిన వడ్డీని మాఫీ చేస్తామని సర్క్యులర్ పేర్కొంది. మినహాయింపు తప్పుగా మంజూరు చేసి ఆ తర్వాత పన్ను బాధ్యతను తిరిగి అంచనా వేసిన సందర్భాలలో మాత్రమే ఈ ఏమిటి?నిబంధనల ప్రకారం, పాత పన్ను విధానంలో రూ.5 లక్షల వరకు, కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి సెక్షన్ 87%ూ% కింద రాయితీ లభిస్తుంది. దీని వలన పన్ను బాధ్యత జీరో అవుతుంది. అయితే జూలై 2024 నుండి కొత్త విధానంలో మొత్తం ఆదాయం రూ.7 లక్షల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, 'ప్రత్యేక పన్ను రేటుకు లోబడి ఆదాయం'పై రాయితీని మంజూరు చేయడానికి శాఖ నిరాకరించింది. 'ప్రత్యేక పన్ను రేటుకు లోబడి ఆదాయం'లో షేర్ల అమ్మకం, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల వంటి స్వల్పకాలిక మూలధన లాభాలు ఉంటాయి. కేసు హైకోర్టుకు చేరింది. ఈ అంశాన్ని అనేక మంది పన్ను చెల్లింపుదారులు బాంబే హైకోర్టులో సవాలు చేశారు. డిసెంబర్ 2024లో ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని కోర్టు ఆ శాఖను ఆదేశించింది. తదనంతరం జనవరి 15, 2025 మధ్య తమ రిటర్న్‌లను సవరించుకోవడానికి పన్ను చెల్లింపుదారులకు అవకాశం ఇచ్చింది. చాలా మంది పన్ను చెల్లింపుదారులు రాయితీ కోసం ఆశతో అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను దాఖలు చేశారు. కానీ వారికి ఎటువంటి ఉపశమనం లభించలేదు. ఫిబ్రవరి 2025లో చాలా మందికి బకాయి ఉన్న పన్ను చెల్లించాలని డిమాండ్ చేస్తూ నోటీసులు అందాయి.

## ప్రేమ వ్యవహారంలో దారుణం

అయితే కలత చెందిన సతీష్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ యువతి ఫొటో పెట్టి, తాను ప్రేమిస్తున్నానని ప్రకటిస్తూ, ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరాదని సందేశం పోస్ట్ చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి బంధువులు, శనివారం రాత్రి సతీష్ ఇంటి దగ్గరికి వెళ్లి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాల కారణంగా సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల గ్రామీణ పోలీసు ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు నిందితులు నథారి వినంజీ, శాంత వినంజీ, జలాల్‌పై హత్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించగా, నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## విజయ్ పార్టీ నాయకులపై కేసు నమోదు

ఈ తొక్కిసలాటలో మృతుల సంఖ్య సోమవారానికి 41కి చేరింది. 80 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మృతి చెందిన వారిలో ఒక్క కరూర్ జిల్లాకు చెందినవారే 32 మంది ఉన్నారు. జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఆదివారం ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. సోమవారం క్షతగాత్రులను విచారిస్తున్నారు. మృతులకు నివాళిగా నిన్న (ఆదివారం) కరూర్ జిల్లాలో 15వేల దుకాణాలకు పైగా వ్యాపారులు మూసివేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్‌కుమార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక దశలో విజయ్‌ను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపించాయి.

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని అత్యవసర చికిత్స కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడిరచారు. ఇక మృతదేహాలను సైతం స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో వీరంతా దేవరకొండ మండలం ముదిగొండ అవాసం మటిక తండా వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులు.. రాత్లావత్ భాస్కర్ (29), రాత్లావత్ వినోద్ (29), సఫవత్ రవి (29) గా గుర్తించినట్లు పోలీసుల తెలిపారు.

### అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు

## మండలాల వారీగా కమిటీలు

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.


## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే

60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ

సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలి



**న్యూఢిల్లీ,**

సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహారా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి

కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహారా గ్రూప్. పెండిరగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా



మొదటిపేజీ తరువాయి

12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

**ఎన్నికల షెడ్యూల్**

తెలంగాణలో గ్రామీణ జిల్లాలు – 31, మండలాలు – 565, జడ్పీటీసీ స్థానాలు – 565, ఎంపీటీసీ స్థానాలు – 5749, ఎంపీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు – 31,300, జడ్పీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు – 15,302, మొత్తం గ్రామపంచాయతీలు – 12,733, మొత్తం వార్డుల సంఖ్య – 1,12,288, మొత్తం పోలింగ్ స్టేషన్ల సంఖ్య – 1,12,474, గ్రామపంచాయతీల కోసం పోలింగ్ స్టేషన్ల సంఖ్య – 15,522, తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య – ఒక కోటి 67 లక్షల 3168, పురుష ఓటర్లు – 81, 65,894, మహిళా ఓటర్లు – 85,36,770, మూడు విడతల్లో మపంచాయతీ వార్డు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 1998 గ్రామ పంచాయతీలు ఉండగా.. 17 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండో విడతలో 5414 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,890 వార్డులకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మూడో విడతలో 5521 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,788 వార్డులకు, రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 2963, రెండో విడతలో 2786 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మొదటి విడతలో 292, రెండో విడతలో 273 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

# రెండు పార్టీలను ఆగం చేసిన ఎమ్మెల్యే..!

మొదటిపేజీ తరువాయి

ప్రచారం చేసుకుంటున్న సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తర్వాత నూకపల్లి ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో నిర్మాణం పూర్తయిన ఇళ్ళు నేలమట్టం కావడంతో కాంగ్రెస్ పార్టీకి తీరని అవమానాన్ని జోడించారని వారంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను అనర్హులుగా ప్రకటించి దూరం పెట్టారని, దీనికి జిల్లా కలెక్టర్ వంతపడడం విడ్డూరంగా ఉందని వారు వా పోతున్నారు . చింతకుంట చెరువు అక్రమాలను ప్రోత్సహిస్తూ, అధికారుల విధులకు అడ్డుపడుతున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన 70 కోట్ల నిధులలో నాసిరకం పనులు జరిగాయని, కాంట్రాక్టు పనులన్నీ ప్యాకేజీ కింద తన బంధువులకు అంటగట్టి స్థానిక కాంట్రాక్టర్ల పొట్ట కొట్టారనే విమర్శలు ఉన్నాయి. జిల్లా అధికార యంత్రాంగాన్ని అడ్మినిస్ట్రేషన్ను పూర్తిగా నాశనం చేశారని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. రెండు పార్టీల సంబంధించిన క్యాడర్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డైలమాలో పడేశారని ఆ పార్టీల నాయకులు అంటున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తోపాటు క్యాడర్ కూడా అవస్థలు పడుతుంది. ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉండడంతో అనేక అవసరాల కోసం బిఆర్ స్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ క్యాడర్ ను పార్టీ అధిష్టానం తప్పుపడుతుంది. ఈ క్రమంలో తలెత్తిన వివాదమే ఓ మాజీ ఎంపీపీ సస్పెండ్ కు దారితీసింది. అవసరంఉన్నప్పుడు పనుల కోసం ఎమ్మెల్యే ని సంప్రదిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అనుమానించిన సంఘటనలున్నాయి. ఇదే క్రమంలో మాజీ ఎంపీపీ పాలెపు రాజు తనకు రావలసిన పెండింగ్ బిల్లుల కోసం పార్టీ మారిన సంజయ్ కుమార్ తో గత కొద్ది కాలంగా తిరుగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర తమకు పరపతి ఉందని కోటికి పైగా కాంట్రాక్టు బిల్లులు ఇప్పిస్తానని మాజీ ఎంపీపీ పాలెపు రాజుకు ఎమ్మెల్యే నచ్చజెప్పడంతో కేవలం బిల్లుల ఆశతో పాలెపురాజు ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతున్నట్లు రాజు చెప్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యే తో నీకేం పని అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. మాజీ ఎంపీపీ పాలెం రాజు కేటీఆర్ కు అత్యంత సన్నితుడు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసిన తర్వాత ఫ్లెక్సీ కవిత ఫోటోలు తొలగించిన మొదటి బిఆర్ఎస్ నాయకులు పాలెపురాజు సాహసం . పాలెపు రాజు ఒక అడుగు ముందుకేసి బిఆర్ఎస్ ఫ్లెక్సీ ల నుంచి కవిత ఫోటోలు తొలగించి బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆయనకున్న భక్తి భావాన్ని చాటుకున్నారు. కాంట్రాక్టు బిల్లుల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే వెంట తిరిగితే పార్టీ అధ్యక్షులు సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు . మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విద్యాసాగర్ రావు విచక్షణ కూలిపోయి కొందరు తప్పుడు సలహాలు విని తనను పార్టీ నుండి సస్పెండ్ చేశారని పాలెం రాజు ఆవేదన వ్యక్తం చేశారు .తనకు న్యాయం కోసం కేటీఆర్ ను కలిసి విషయం క్లుప్తంగా విన్నవించనున్నట్టు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ అడుగుతారని భయంతో నన్ను సస్పెండ్ చేశారని రాజు మీడియా ముఖంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పై విమర్శలు చేశారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తన సొంత ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు పక్కనే ఉన్న బస్టాండ్ ను ఆశ్రయిస్తున్నారు.గత ఏడు సంవత్సరాలుగా ఈ కళాశాల విద్యార్థుల దుస్థితి మార్చడానికి ప్రయత్నం చేయలేదని, ఇలాంటి నాయకడు పార్టీ అధ్యక్షులు గా ఉన్నాడని, సస్పెండు చేసే ముందు తమకు తాము ఒకసారి సరి చూసుకోవాలని అధికార పార్టీ నాయకులు సెటైర్లు వేస్తున్నారు.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారినప్పటి నుంచి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ పెద్దలకు చెప్పని పితుర్లంటూ లేవని, కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులకు అడ్డదారిలో వచ్చిన ఇతర పార్టీలకు చెందిన లీడర్లు పార్టీలో ముఖ్య భూమిక పోషిస్తుండడం మూలంగా రెండు సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలను ప్రేక్షకులుగా చూడాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వ్యక్తిగత స్వలాభం కోసం ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని బస్టు పట్టిస్తే చూస్తూ ఊరుకుండలేమని సీనియర్ కాంగ్రెస్ నాయకులుచెబుతున్నారు.

# మాజీ ప్రధానిపై ప్రయాణ ఆంక్షలు

**నేపాల్ ప్రభుత్వం కీలక ఆదేశాలు**

మరో ఇద్దరు సీనియర్ అధికారులపై కూడా ప్రయాణ నిషేధం విధించినట్లు అంతర్గత మంత్రి సోమవారం తెలిపారు. హింసాత్మక ఘటనలపై తాత్కాలిక ప్రధాని సుశీల్ కర్కి నియమించిన విచారణ కమిషన్ ఆదివారం ఈ పరిమితులను సిఫారసు చేసింది. అయితే నిషేధం ఇప్పటికే అమలులో ఉందని సోమవారం హోంమంత్రి ఓంప్రకాష్ ఆర్యల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐదుగురు వ్యక్తులు నేపాల్ వీడాలంటే వారు అనుమతి తీసుకోవాలని, ఏ సమయంలోనైనా విచారణకు హాజరు కావాల్సిందేనని కమిషన్ సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మ తెలిపారు. ఆటోమొబైల్, హోటల్ మరియు రిటైల్ ఇండిస్ట్రీస్ సహా ప్రైవేట్ రంగానికి 600 మిలియన్ డాలర్ల నష్టం ఏర్పడినట్లు నేపాల్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎన్‌సిసిఐ) తెలిపింది. సోషల్‌మీడియా ఖాతాలపై విధించిన నిషేధం, ఆర్థిక సంక్షోభం, అవినీతికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 8న జెన్‌జెడ్ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో రెండు రోజుల్లో సుమారు 73మంది మరణించారు. పార్లమెంట్, ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. దీంతో నేపాల్ ప్రధాని కె.పి. శర్మఓలి రాజీనామా చేశారు.

## ఓటర్ల ప్రత్యేక సవరణను వ్యతిరేకించిన కేరళ అసెంబ్లీ

తిరువనంతపురం :

ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్' అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

## రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్

తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్,**

సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. దీనికి క్యాబినెట్ సమావేశంలో చర్చ చేసి, మంత్రుల అభిప్రాయాలను తీసుకొని అవసరమున్న చోట మెట్రో విస్తరణ చేయడానికి ప్రణాళికలు చేశారని తెలిపారు. మూడు ఫేజ్‌ల్లో హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేవిధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కలుపుతూ మెట్రోను కట్టాలని కేసీఆర్ ప్రణాళికలు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడితే, మంత్రులు, ఎమ్మెల్యేలు మరో మాట మాట్లాడుతున్నారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

**రేవంత్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం బాకీకార్డు : కేటీఆర్**

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.



Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# పువ్వులను పూజించడం తెలంగాణ సంస్కృతి


## ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29** బతుకమ్మ పండుగతెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగని, ఇలాంటి వేడుకలుసాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసుకారార్యలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వారి సతీమణి బండి అపర్ణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల అధికారులు, సిబ్బంది, మహిళ అధికారులు, వారి కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, రంగురంగుల చీరలతో బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో ఆడుతూ తెలంగాణ



సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నాం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్ద పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీసు సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అనంతరం అందంగా సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బండి అపర్ణ, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు, కార్యాలయం ఏవో సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, మహిళా ఎస్సైలు స్వాతి, రాణి, రజిత, దివ్య. హిమబిందు, జిల్లాలోని ఎస్సైలు, మహిళ పోలీసు సిబ్బంది, పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు









## జిల్లాలో ఎన్నికల ప్రవర్తన
# నియమావళి అమలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 29 (దం):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వనపర్తి జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు.సోమవారం ఐడిఒసి సమావేశ మందిరములో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని, అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు. ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులకు ఇస్తున్న ప్రభుత్వ వాహనాలు నిలిపివేయాల్సి ఉంటుందన్నారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు.నేటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొనగా, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు

## ప్రపంచ దేశాలలో ఘనంగా
# తెలంగాణ బతుకమ్మ వేడుకలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29** తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఆడంబరంగాజరుపుకునే బతుకమ్మ సంబరాలు దాటి ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ అంటే విధంగా జరుపుకోవడం తెలంగాణ ప్రాంత గౌరవానికి చిహ్నంగా నిలిచాయి. యూఎస్ఏ లోని ఆర్కాన్సాస్ తెలంగాణ అసోసియేషన్ (ఏ ఆర్ టి ఏ ) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, సమూహాల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుక లిటిల్ రాక్ లోని మామెల్ పార్క్ లో వివిధ రకాల పుష్పాలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట పెట్టి



ఘనంగా సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన తెలుగు కుటుంబాలు ఒక్కచోట చేరి తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా బతుకమ్మలను ఘనంగా గౌరవించారు. సాంప్రదాయ వస్త్రధారణతో మహిళలు అందమైన బతుకమ్మలు పేర్చి, రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య తెలుగులో జానపద పాటలు పాడుతూ, లయబద్ధంగా ఆటలాడుతూ పండుగ శోభను పెంచారు. ఏ ఆర్ టి ఏ అధ్యక్షుడు వినీల్ బొబ్బలా ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను, పండుగలను, ఉత్సవాలను ఆనందంగా, ఐక్యతతో జరుపుకుంటున్న మన కమ్యూనిటీని చూసి గర్వంగా ఉన్నదని తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకల అనంతరం మహిళలందరూ బతుకమ్మలని తలపై పెట్టుకుని తీసుకువెళ్లి నీటిలో నిమజ్జనం చేసి సాంప్రదాయ విందుతో

### బతుకమ్మలకు ఆటపాటలతో ఉత్సవాలు
### యుఎస్ఏలోని ఆర్కాన్సాస్‌లో తెలంగాణ అసోసియేషన్ బతుకమ్మ సంబరాలు



వేడుకలు అత్యంత ఘనంగా ముగింపు చేశారు. ఈ వేడుక అందరికీ చిరస్మరణీయ అనుభూతిని, తమ మూలాలను గుర్తుచేసే మమకారాన్ని మిగిల్చిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. యుఎస్ఏ లోని ఆర్కాన్సాస్ లో స్థిరపడిన తెలంగాణ మహిళలు అత్యంత ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవడంతో సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేస్తూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# టీమిండియాకు చిరంజీవి, పవన్ శుభాకాంక్షలు

తెలుగుతేజానికి ప్రశంసల వెల్లువ

ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా



సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యంపై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు.

# తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు



తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, "అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను," అని అన్నారు.



# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ: సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.

Printed, Published & Owned by B. Srinivas , Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .